ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
5
శనివారం 15 నవంబరు 2025

సాంకేతికతతో సహకార రంగం మరింత బలోపేతం
● పారదర్శక సేవలందించాలి
● డీసీసీబీ చైర్మన్ మక్కెన
6
విద్యుత్ విజిలెన్స్ అధికారుల దాడులు
● రూ 1.74 కోట్ల అపరాధ రుసుం విధింపు
కౌలు రైతు ఆత్మహత్య

ఖాతాల్లో.. రూ.కోట్లు

బ్యాంకు ఖాతాల్లో ఎవరూ క్లెయిమ్ చేయని ప్రజల డబ్బు రూ.కోట్లలో ఉంది. వివిధ బ్యాంకుల్లో పొదుపు ఖాతాలు, కరెంట్ అకౌంట్లు, టర్మ్ డిపాజిట్లు వంటి ఖాతాల్లో పదేళ్లకు పైగా ఎవరూ క్లెయిమ్ చేయకుండా ఉన్న వాటిని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లుగా పరిగణిస్తారు. అలాంటి ఖాతాల్లో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలోని ఖాతా దారులు లక్షల్లో ఉండగా.. వారికి చెందిన నగదు రూ.కోట్లలో మూలుగుతోంది. ఇలా ఒక్క గుంటూరు జిల్లా వరకు చూస్తే ఇప్పటి వరకు గుర్తించిన 7,48,948 ఖాతాల్లో రూ.149 కోట్లు ఉన్నట్లు బ్యాంకుల అధికారులు తేల్చారు. అన్‌క్లెయిమ్డ్ ఖాతాలు, అందులోని నగదుకు సంబంధించి రిజర్వు బ్యాంకు ఆదేశాలతో ఎక్కడికక్కడ బ్యాంకులు ఆయా వివరాలను ఇటీవల ప్రకటించాయి. ఆయా ఖాతాలకు సంబంధించి లీడ్ బ్యాంకు అధికా రులు ప్రజ ల్లో అవగాహన కల్పిస్తూ వివరాలు అంద జేసి నగదు ఉపసంహరించుకోవాలని సూచిస్తున్నారు.

- బ్యాంకుల్లో మూలుగుతోన్న నగదు
- క్లెయిమ్ చేసుకునేందుకు ముందుకు రాని వైనం
- ఒక్క గుంటూరు జిల్లాకు సంబంధించే రూ.149 కోట్లు
- పల్నాడు, బాపట్ల జిల్లాల్లో లక్షల్లో అన్‌క్లెయిమ్డ్ ఖాతాలు
- గ్రామాల్లో అవగాహన కల్పిస్తోన్న లీడ్ బ్యాంకు అధికారులు
- ఉద్గం పోర్టల్‌లో వివరాలు చూసుకునే అవకాశం కల్పించిన ఆర్‌బీఐ



(గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి)

మనలో చాలామందికి బ్యాంకుల్లో పొదుపు ఖాతా (ఎస్‌బీ), కరెంట్ ఖాతాలు లేదా టర్మ్ డిపాజిట్లు ఉంటాయి. కొంతమంది తమ ఖాతాలను రెగ్యులర్‌గా నిర్వహిస్తుంటారు. మరికొంత మంది వాటిని సరిగా నిర్వహించరు.. లేదంటే ఏదో ఒక కారణంతో మర్చిపోతారు. ఒక్కోసారి ఖాతాదారుడు లేదా డిపాజిటర్ చనిపోతే వారి వారసులకు వాటి వివరాలు తెలియక పోవచ్చు. బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్లు ఏటేటా పెరిగిపోతున్నాయి. మరుగున పడిన ఖాతాలు లక్షల్లో ఉండగా.. డిపాజిట్లు రూ.కోట్లలో ఉన్నట్లు రిజర్వు బ్యాంకు ఆదేశాలతో జిల్లాల వారీగా, బ్యాంకుల వారీగా (మిగతా 6వ పేజీలో)



సమావేశంలో మాట్లాడుతున్న లీడ్ బ్యాంకు మేనేజర్ మహిపాల్‌రెడ్డి

జిల్లా పరిషత్‌లో సమావేశం...

అన్‌క్లెయిమ్డ్ సొమ్ముపై అవగాహన కల్పించేందుకు లీడ్ బ్యాంకు శుక్రవారం గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు అధికంగా ఉన్న గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, సీఎఫ్ఎల్ బృందం, బ్యాంకు మిత్రల సమన్వయంతో అన్‌క్లెయిమ్డ్ ఖాతాలు తగ్గేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్బీఐ ఎల్‌డీఓ రోహిత్ అగర్వాల్, యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ హెడ్ సత్యజిత్ కబి, ఎస్‌బీఐ గుంటూరు రీజినల్ మేనేజర్ కిశోర్‌కుమార్, ఎల్ఐసీ ఏడీఎం సుజాతతో పాటు వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది, ఇన్సూరెన్స్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

అమరావతికి.. పెట్టుబడుల వరద





- రాజధానిలో 20 ఎకరాల్లో టైటాన్ ఇన్‌టెక్ సంస్థ
- సీఐఐ సదస్సులో సీఆర్‌డీఏతో పలు సంస్థల ఒప్పందాలు
- హర్షం వ్యక్తం చేస్తోన్న రాజధాని వాసులు, సీఆర్‌డీఏ వర్గాలు

గుంటూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. విశాఖపట్టణంలో శుక్రవారం నుంచి ప్రారంభమైన ది కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ) భాగస్వామ్య సదస్సు - 2025లో వివిధ సంస్థలు ఏపీసీఆర్‌డీఏతో ఒప్పందం చేసుకున్నాయి. బయో టెక్నాలజీ, విద్య, ఫ్యాషన్, రియల్‌ఎస్టేట్ తదితర రంగాల్లో ఆయా సంస్థలు పెట్టుబడులు పెట్టనున్నాయి. సీఐఐ సదస్సు లో తొలిరోజునే దాదాపుగా రూ.32 వేల కోట్ల పెట్టుబడులను ఏపీసీఆర్‌డీఏ ఆకర్షించింది. ఎనిమిది సంస్థలు ఒప్పందాలు చేసుకోవడంపై అటు రాజధాని వాసులు, ఇటు సీఆర్‌డీఏ వర్గాల నుంచి హర్షం వ్యక్తమౌతున్నది. మరికొన్ని సంస్థలు కూడా శనివారం వాటి పెట్టుబడులు గురించి ప్రకటించే అవకాశం (మిగతా 6వ పేజీలో)



ఒప్పందాలు చేసుకున్న సంస్థలు..

- మణిపాల్ గ్రూపు(యూట్యూబ్ మీడియా టెక్నాలజీ హబ్) రూ.15 వేల కోట్లు
- బెర్హాయ గ్రూపు(రెసిడెన్షియల్, కమర్షియల్, థీమ్ పార్కు, వేస్టు మేనేజ్‌మెంట్) రూ.8300 కోట్లు
- అమరావతి లైఫ్ సైన్సెస్(బయోటెక్ పార్కు) రూ.2 వేల కోట్లు
- మైసిటీ/మలేషియా సిటీ(సిటీ విత్ ఇన్ సిటీ) రూ.2 వేల కోట్లు
- విబ్రెన్స్ గ్రూపు విక్టోరియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(అంతర్జాతీయ విద్యా సంస్థలు) రూ2 వేల కోట్లు
- పెఫ్-ఫ్యాషన్ ఎంటర్‌ప్రెన్యూర్ ఫండ్ (వెంచర్ స్టూడియో అండ్ ఎకో సిస్టమ్ బిల్డర్ ఫర్ ఫ్యాషన్ లైఫ్‌స్టయిల్ రిటైల్ అండ్ మీడియా) రూ. 1200 కోట్లు
- ఏస్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రైవేటు లిమిటెడ్(మైస్ హబ్) రూ.1800 కోట్లు పెట్టుబడి
- ఫిరా బార్సిలోనా ఇంటర్నేషనల్ సంస్థ కన్వెన్షన్ అండ్ ఎగ్జిబిషన్ సెంటర్.

సాక్ష్యాల సేకరణలో క్లూస్‌టీం కీలకం

- క్రైమ్‌స్పాట్ వాహనాల పరిశీలనలో ఎస్పీ
- సబ్ డివిజన్‌కు ఒక్కో వాహనం కేటాయింపు

గుంటూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): నేర స్థలాల్లో సాక్ష్యాల సేకరణలో క్లూస్ టీం కీలకపాత్ర పోషించాలని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లాకు కేటాయించిన క్రైమ్‌స్పాట్ వాహనాలను శుక్రవారం ఎస్పీ ప్రారంభించి, ఆ విభాగ సిబ్బందికి పలు సూచనలు చేశారు. క్లూస్ టీం



వాహనాలను ప్రారంభిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

విభాగం పర్యవేక్షించేందుకు ఆరు సబ్ డివిజన్లకు ఒక్కొక్కటి చొప్పున క్రైమ్‌స్పాట్ వాహనాలను కేటాయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర స్థలంలో సాక్ష్యాధారాల సమగ్ర సేకరణకు క్రైమ్‌స్పాట్ వాహనాలను సమర్థంగా ఉపయోగించాలని సూచించారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు నేరం జరిగిన విధానాన్ని, నేరస్తులను గుర్తించేందుకు ఘటనా స్థలిలో లభించే సాక్ష్యాధారాల సేకరణలో క్లూస్‌టీమ్ పాత్ర కీలకమన్నారు. క్రైమ్‌స్పాట్ వాహనాల్లో ఉన్న రక్తపు నమూనాలను సేకరించడానికి, వేలు ముద్రలను తీయడానికి, ఆధారాలను భద్రపరచడానికి, సేకరించిన సాక్ష్యాలను పరిరక్షించడానికి, ఫొటోలు తీయడానికి, డ్రాయింగ్ వేయడానికి ఉపయోగపడే పరికరాలతో పాటు ఇతర అనేక రకాల సాంకేతిక పరికరాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ వాహనాలు రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ పర్యవేక్షణలో పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు అబ్దుల్‌అజీజ్, అరవింద్, భానోదయ, మురళీకృష్ణ, ఆర్ఐ శ్రీహరిరెడ్డి, క్లూస్ టీమ్ ఎస్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు తెనాలిలో జాబ్ మేళా

గుంటూరు(విద్య), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం తెనాలిలోని గవర్నమెంట్ ఇండస్ట్రీస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ కొండా సంజీవరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాకు సుమారు 10 కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. 10వ తరగతి నుంచి బీటెక్ వరకు విద్యార్హతలు ఉన్న వారు పాల్గొనవచ్చన్నారు. అభ్యర్థుల వయసు 18-25లో ఉండాలని, ఇతర వివరాలకు డి.రాజా (78937 89361) వి.మణికంఠ గోపాల్ (93468 90335)ను సంప్రదించాలని సూచించారు.

జిల్లా వ్యవసాయాధికారిగా పద్మావతి

బాధ్యతలు స్వీకరణ.. పలువురు అభినందన

గుంటూరు సిటీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యవసాయ అధికారిగా నియమితులైన ఎం పద్మావతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి డీఏఓగా ఉన్న అయితా నాగేశ్వరరావు కమిషనర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ స్థానంలో పద్మావతిని ప్రభుత్వం నియమించింది. ఈ క్రమంలో ఆమె జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించగా పలువురు వ్యవసాయ అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏలు నాగభైరు మోహన్‌రావు, తోటకూర శ్రీనివాసరావు, ఏవోలు గౌతమ్ ప్రసన్న, సునీల్, ఖడ్గం రమణకుమార్, బుల్లా కిశోర్ తదితరులు ఉన్నారు.



పద్మావతికి అభినందనలు తెలుపుతున్న ఏడీఏ మోహన్‌రావు, వ్యవసాయ అధికారులు

బాలల హక్కుల పరిరక్షణకు కృషి

- బాలకార్మిక వ్యతిరేక చట్టాలు కఠినంగా అమలు
- బాలల దినోత్సవంలో కలెక్టర్ అన్సారియా

గుంటూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని కలెక్టర్ తమీమ్‌అన్సారియా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. తొలుత మాజీ ప్రధాని జవహర్ లాల్‌నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి జేసీ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న బాలలకు నిరంతరం వైద్య పరీక్షలతో పాటు, అనారోగ్యంతో ఉన్నవారికి ఉచిత వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. బాల కార్మిక వ్యతిరేక చట్టాలు, బాల్య వివాహాల నిరోధక తదితర రక్షణ చట్టాలను కఠినంగా అమలు చేస్తామన్నారు. బాలల హక్కులపై విస్తృత అవగాహన కోసం ఈ సంవత్సరం బాలల దినోత్సవాన్ని 'ప్రతి చిన్నారికి.. ప్రతీ హక్కు' అనే నినాదంతో జరుపుకుంటున్నామన్నారు. బాలికలు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాటం చేసినప్పుడే సమాజంలో బాల్య వివాహాలను సమర్థంగా అరికట్టడం సాధ్యమవుతుందన్నారు. విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేలా కృషి చేయాలన్నారు. తాను మూడో తరగతి నుంచే ఐఏఎస్ అవ్వాలని లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తన చిన్ననాటి సంగతులను ఆమె విద్యార్థులతో పంచుకున్నారు. బాలల సంక్షేమ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ ప్రమీల మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి బాలలపై ఉందన్నారు. బాలల హక్కులు, చట్టబద్ధమైన దత్తతపై అవగాహన కోసం రూపొందించిన ప్రచార పోస్టర్లు, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. అంతర్జాతీయ యోగా అథ్లెట్ డి ధీరజ్ శ్రీకృష్ణను, కిక్ బాక్సింగ్‌లో పథకాలు సాధించిన బాలికలను సన్మానించారు. కార్యక్రమంలో డీఆర్వో ఖాజా వలి,స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి సాధికారిత అధి కారి పీపీజీ ప్రసూన, కార్మికశాఖ డీసీ గాయత్రి, జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ శ్రీవాణి, జిల్లాచైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ విజయ్‌కుమార్, పాల్గొన్నారు.



బాలికలను సత్కరిస్తున్న కలెక్టర్ అన్సారియా

రైతులు దళారులను ఆశ్రయించొద్దు

కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

తాడికొండ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పత్తి పంట సాగు చేసిన రైతులు దళారులను ఆశ్రయించకుండా సమీపంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చుకోవాలని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. గుంటూరు బైపాస్‌రోడ్డులోని శ్రీ భ్రమరాంబ టీఎంసీ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన తాడికొండ సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఐ కేంద్రాల్లో క్వింటాల్‌కు రూ.8110 మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులు సీసీఐ నిబంధనలు ప్రకారం 12 శాతం కన్నా తక్కువ తేమ ఉన్న పత్తిని, ప్లాస్టిక్ సంచుల్లో కాకుండా గన్నీ సంచుల్లో తీసుకురావాలన్నారు. మార్కెటింగ్ జేడీ కాకుమాను శ్రీనివాసరావు మాట్లాడు తూ రైతులకు, సీసీఐకి మధ్య మార్కెటింగ్ శాఖ వారధిగా ఉంటుందన్నారు. రైతులు ఏ ఇబ్బంది ఉన్నా మార్కెటింగ్ సిబ్బందిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఉప సంచాలకులు దివాకరరావు, ఏడీ సత్యనారాయణచౌదరి, ఏపీ కాటన్ టీఎంసీ కన్సార్టియం రాష్ట్ర అధ్యక్షుడు ఇక్కుర్తి శివప్రసాద్, యార్డు కార్యదర్శి రజని, బయ్యర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



సీసీఐ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, మార్కెటింగ్ జేడీ

విందు.. వినూత్నంగా సహపంక్తి బాలోత్సాహం



కాకుమానులో ఎంపీపీ(మెయిన్) పాఠశాలలో బాలల దినోత్స వం సందర్భంగా పసందైన విందు ను వినూత్నంగా ఏర్పాటు చేశారు. మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఉన్న ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులతో కలసి కేక్‌ను కట్ చేశారు. చిన్నలింగాయపాలెంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి సహపంక్తి భోజనం చేశారు.

- కాకుమాను, ఆంధ్రజ్యోతి



75 ఏళ్ల రాజ్యంగంపై రేపు సదస్సు

- హాజరు కానున్న సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్
- సీకే కన్వెన్షన్‌లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

మెయిన్‌లో..

ఆరుతడి పంటలకే సాగునీరు

- డెల్టాలో రబీకి సంబంధించి ఆదేశాలు జారీ
- రైతులకు అవగాహన కల్పించాలని రైతు సంఘాలకు సూచన

గుంటూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కృష్ణా పశ్చిమ డెల్టాలో రబీ సీజన్‌కు సంబంధించి ఆరుతడి పంటలకే సాగునీటిని విడుదల చేస్తామని నీటి పారుదల శాఖ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో రైతులు వరికి ప్రత్యామ్నాయం వేరే పంటలు సాగు చేసుకోవాలని సూచించింది. దీనిపై నీటిపారుదల శాఖ అధికారులు, సాగునీటి సలహా సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు రైతులకు అవగాహన కల్పించాలని కోరింది. ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా కృష్ణానదికి భారీగా వరద ప్రవాహం వచ్చినందున ఖరీఫ్‌లో అటు తూర్పు, ఇటు పశ్చిమ డెల్టాలు, గుంటూరు ఛానల్, ఎన్



ఎస్పీకి కలిపి మొత్తంగా 222 టీఎంసీల నీటిని ఇప్పటివరకు విడుదలైంది. ఖరీఫ్ సీజన్‌లో శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజ్ పరిధిలో ఉన్న పంటలకు ఇంకా 208 టీఎంసీల నీటిని విడుదల చేయాల్సి ఉన్నది. 2026 మే నెలాఖరు వరకు తాగునీటికి 20 టీఎంసీల నీరు అవసరం ఉన్నట్లు అంచనా వేశారు. ఖరీఫ్‌లోని పంటలు, తాగునీటి అవసరాలకు కలిపి 228 టీఎంసీల నీరు అవసరం అవుతుంది. అయితే రాష్ట్రానికి కేటాయించిన నీటిలో ఇప్పటి వరకు వినియోగం పోను మరో 118 టీఎంసీలు మాత్రమే లభ్యత ఉన్నది. పులిచింతలలోని 40 టీఎంసీలను తాగునీటికి వచ్చే ఏడాది ఖరీఫ్ పంటకు ముందస్తుగా జూన్‌లో నీటి విడుదలకి వినియోగించాల్సి ఉన్నది. వీటిని పరిగణనలోకి తీసుకుని రబీలో ఆరుతడి పంటలకు మాత్రమే నీటిని విడుదల చేసే అవకాశం ఉందని కృష్ణా డెల్టా చీఫ్ ఇంజనీర్ రాంబాబు తెలిపారు. ఏటా పశ్చిమ డెల్టాలో ఆరుతడి పంటలనే చాలావరకు రైతులు సాగు చేస్తారు. బాపట్లలో మాత్రం దాళ్వా కింద వరి సాగు చేస్తారు. అయితే నీటి లభ్యత సరిగా లేని కారణంగా అక్కడ కూడా ఆరుతడి పంటలే సాగు చేసుకోవడం ఉత్తమమని అధికారవర్గాలు సూచిస్తున్నాయి. డెల్టా నేలలో తేమ శాతం అధికంగా ఉంది. దీని వల్ల మూడు, నాలుగు తడులు ఇస్తే మినుము, మొక్కజొన్న, పెసర వంటి పంటలు సులభతరంగా రబీలో సాగు చేసుకునే అవకాశం ఉంది.

అధునాతన పరిశోధనలు విస్తృతమవ్వాలి

● ఐసీఎంఆర్- ఎన్ఐఏ డైరెక్టర్ ప్రొఫెసర్ మనోజ్ ముర్హేకర్

● ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీలో బ్రెయిన్ ల్యాబ్ ప్రారంభం


బ్రెయిన్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న మనోజ్ ముర్హేకర్

తుళ్లూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రయోజనాలకు దోహదపడే అధునాతన పరిశోధనలను యూనివర్సిటీలు విస్తృత పరచాలని చెన్నైలోని ఐసీఎంఆర్- నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ మనోజ్ ముర్హేకర్ సూచించారు. శుక్రవారం ఉదయం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన వర్సిటీలోని ఈసీఈ విభాగం ఏర్పాటు చేసిన నూతన బయోమెడికల్ రీసెర్చ్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ నెట్‌వర్క్ (బ్రెయిన్) లేబొరేటరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పరిశోధన విద్యార్థులు, రీసెర్చ్ రంగంలో ఉన్న ప్రొఫెసర్లకు పలు సూచనలు చేశారు. దేశ వ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన బ్రెయిన్ లేబొరేటరీని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు చేయడం విశేషమంటూ.. వర్సిటీలో పెరిగిన పరిశోధనలకు ఇది తార్కాణమని కొనియాడారు. ఈ సందర్భంగా లేబొరేటరీ కో ఆర్డినేటర్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ కేపీ సునీత లేబొరేటరీలో అందుబాటులో ఉన్న వివిధ రకాల పరీక్షలు, విశ్లేషణల గురించి వివరించారు. మనోజ్ ముర్హేకర్ ట్రిమ్మర్ క్లాసిఫికేషన్ పరీక్షలను పరిశీలించారు. రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో బ్రెయిన్ లేబొరేటరీని ఏర్పాటు చేశామని, విద్యార్థుల పరిశోధనలకు ఇది ఎంతగానో ఉపయుక్తంగా మారుతుందని వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య సీహెచ్ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఎంఆర్ సీనియర్ సైంటిస్ట్ గణేష్ కుమార్, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, డీన్లు డాక్టర్ సీవీ టమి, డాక్టర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీ గడువు పొడిగింపు

అమరావతి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వివిధ శాఖల్లో దివ్యాంగులకు కేటాయించిన బ్యాక్‌లాగ్ పోస్టుల ఖాళీల భర్తీకి సంబంధించిన గడువును ప్రభుత్వం 2026 మార్చి 31 వరకు పొడిగించింది. ఈ మేరకు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి సూర్యకుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు.

సాంకేతికతతో సహకార రంగం మరింత బలోపేతం

● పారదర్శక సేవలందించాలి ● డీసీసీబీ చైర్మన్ మక్కెన


సహకార పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మక్కెన, డీసీవో వీరాచారి, సీఈవో అజయ్‌కిషోర్ తదితరులు

గుంటూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతతో సహకార రంగం మరింత బలోపేతం అవుతుందని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పేర్కొన్నారు. గుంటూరు బ్రాడీపేటలోనున్న ఎన్‌టీఆర్ సహకార భవన్‌లో 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా ఆయన సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. సహకార సంఘాలు రైతుల అభ్యున్నతి కోసం ఏర్పడ్డాయని, ప్రతి ఒక్కరు రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. జీడీసీసీ బ్యాంకు ద్వారా శతాబ్దానికి పైగా రైతులందరికి విశేష సేవలు అందిస్తామన్నారు. బ్యాంకులో ఎటువంటి తప్పిదాలు జరిగినా సరిచేసి, రైతుల కోసం అందరం కష్టపడి పని చేయాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నేతృత్వంలో సహకార రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నారన్నారు. జిల్లా సహకార అధికారి వీరాచారి మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు, ఇతర రంగాల వారందరికీ సేవలందించాలని పేర్కొన్నారు. విజయవాడ సహకార శిక్షణ కేంద్రం లెక్చరర్ ఎన్ వేదాంత రెడ్డి, బ్యాంక్ సీఈవో అజయ్ కిషోర్, జీఎంలు టి.కృష్ణవేణి, వీవీఎస్ ఫణికుమార్, బ్యాంకు ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది, సహకార సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధి లక్ష్యంగా.. ఆవిష్కరణలు జరగాలి

● ఏఎన్‌యూ ఉప కులపతి ఆచార్య గంగాధరరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న వీసీ ఆచార్య గంగాధరరావు

ఏఎన్‌యూ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఫార్మసిస్టులు ఆధునిక మందులను కనుగొని సమాజ అభివృద్ధికి దోహదపడాలని.. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య గంగాధరరావు పిలుపునిచ్చారు. బీఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం శుక్రవారం వర్సిటీలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త టెక్నాలజీని అంగీకరించి.. ప్రజల కోసం ఉత్తమ మందులను ఆవిష్కరించాలని సూచించారు. టీకాలు, మందుల తయారీలో నూతన ఆవిష్కరణ లను ప్రోత్సహించాలన్నారు. దుష్ప్రభావాలను కూడా అర్థం చేసుకోవాలి సూచించారు. అనంతరం రెక్టార్ శివరామ్ ప్రసాద్ మాట్లాడుతూ ల్యాబ్ ప్రయోగాలు సరిగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ రవికుమార్, ఫార్మసీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెస్సీ పరీక్ష ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఈ ఏడాదిలో నిర్వహించిన ఎమ్మెస్సీ బోటనీ ఆరు, కెమిస్ట్రీ నాలుగు, కంప్యూటర్ సైన్స్ నాలుగు, మ్యాథమేటిక్స్ నాలుగు, ఫిజిక్స్ నాలుగు సెమిస్టర్లు, రీవాల్యుయేషన్ పరీక్ష ఫలితాలను పరీక్షల నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాద్ రావు శుక్రవారం విడుదల చేశారు.

'ఎస్ఐఆర్'పై ముగిసిన శిక్షణ తరగతులు

● రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్

అమరావతి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల సంబంధిత అధికారులకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై మంగళవారం నుంచి శుక్రవారం వరకు నాలుగు రోజులపాటు వర్చువల్‌గా శిక్షణా తరగతులు నిర్వహించినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్ఐఆర్ చేపట్టాల్సిన అవసరం, కీలక దశలు, ఈఆర్‌వోలు, బీఎల్‌వోల కీలక బాధ్యతలను వివరించామన్నారు. యాప్ ద్వారా ఓటర్ల మ్యాపింగ్ విధానంపై కూడా సాంకేతిక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల అధికారులు ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిగా అవగాహన చేసుకుని, తమ పరిధిలోని ఏఈఆర్‌వోలకు, బీఎల్‌వోలకు సమగ్ర శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.

ఖాతాల్లో.. రూ.కోట్లు

(5వ పేజీ తరువాయి)

అధికారులు లెక్కలు తేల్చారు. ఖాతాల్లో మూలుగుతున్న నగదును వాటి అసలు ఖాతాదారులు లేదా వారి వారసులకు అప్పగించేందుకు భారతీయ రిజర్వ్ చర్యలు చేపట్టింది. ఇందుకోసం అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్-గేట్‌వే టు యాక్సెస్ ఇన్ఫర్మేషన్ (ఉద్గమ్) పేరుతో ఒక ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేసింది. ఈ పోర్టల్ ద్వారా బ్యాంకు ఎస్‌బీ/కరెంట్ అకౌంట్ ఖాతాదారులు లేదా టర్మ్ డిపాజిటర్లు లేదా వారి వారసులు ఆ ఖాతాల్లోని మొత్తాలను క్లెయిమ్ చేసుకునే అవకాశం కల్పించింది. ఈ క్రమంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లా లీడ్ బ్యాంకుల అధికారులు గ్రామ, గ్రామాన ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఖాతాల్లో సొమ్ము ఉండి వాటిని వెనక్కి తీసుకోని వారి కోసం జల్లెడ పడుతున్నారు. అలా అన్‌క్లెయిమ్డ్‌గా(వెనక్కి తీసుకోని) ఉన్న సొమ్ము గుంటూరు జిల్లాలోనే అక్షరాలా రూ.149 కోట్లు ఉన్నట్లు ఆర్‌బీఐ (రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా) వెల్లడించింది. జిల్లాలో 7,48,948 అన్‌క్లెయిమ్డ్ ఖాతాలు ఉన్నట్లు తెలియజేస్తుంది. బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు ఉంటే వాటిని రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలోని డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవార్నెస్ ఫండ్‌కు బదిలీ చేస్తారు. ఆ డబ్బులను తిరిగి ఇచ్చేందుకు, చట్టపరమైన వారసులను గుర్తించేందుకు ఆర్‌బీఐ వివిధ రకాల చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం సెంట్రలైజ్డ్ వెబ్ పోర్టల్ udgam.rbi.org.in (అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ గేట్ వే టూ యాక్సెస్ ఇన్ఫర్మేషన్) అందుబాటులోకి తెచ్చింది.

పదేళ్ల పాటు నిర్వహణలో లేకపోతేనే..

బ్యాంకులోని ఏదైనా ఎస్‌బీ/కరెంట్ ఖాతాను పదేళ్ల పాటు నిర్వహణ చేయకపోతే బ్యాంకులు దాన్ని ఇన్‌ఆపరేటివ్ ఖాతాగా పరిగణించి ఆ ఖాతాలోని మొత్తాన్ని ఆర్‌బీఐ నిర్వహించే డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్(డీఈఏ) ఫండ్‌కు బదిలీ చేస్తాయి. గడువు దాటిన పదేళ్లలోపు వెనక్కి తీసుకోని టర్మ్ డిపాజిట్లను కూడా అన్‌క్లెయిమ్‌డ్ డిపాజిట్లుగా పరిగణించి డీఈఏ ఫండ్‌కు మళ్లిస్తారు. వాణిజ్య, సహకార బ్యాంకుల్లోని ఖాతాలకూ ఈ నిబంధన వర్తిస్తుంది.

నామినీలకు నగదు చెల్లింపు

బ్యాంకుల్లో సొమ్ము డిపాజిట్ చేసిన తర్వాత కొందరు హఠాత్తుగా మరణిస్తూ ఉంటారు. ఆ వివరాలు కుటుంబ సభ్యులకు చాలా సందర్భాల్లో తెలిసే అవకాశం ఉండదు. అటువంటి ఖాతాల వివరాలు తెలుసుకునేందుకు ఆర్‌బీఐ పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఆ పోర్టల్‌లోకి వెళ్లి వివరాలు నమోదు చేస్తే వారి పేరుతో నగదు ఎక్కడ, ఏ ఖాతాలో ఉన్నా తెలుస్తుంది. ఆ తర్వాత సంబంధిత బ్యాంకు అధికారులను కలిస్తే నామమాత్రపు డాక్యుమెంట్లు అందజేసి నగదు వెనక్కు తీసుకోవచ్చు. కొంతమంది అనేక బ్యాంకుల్లో ఖాతాలు ఉన్నా వాటిని వినియోగించరు. అయా ఖాతాల్లో ఉన్న నగదు కూడా వెనక్కి తీసుకునే అవకాశం ఆర్‌బీఐ కల్పించింది.

అమరావతికి.. పెట్టుబడుల వరద

(5వ పేజీ తరువాయి)

ఉన్నట్లుగా అంచనా. ఈ నేపథ్యంలో ఒప్పందం చేసుకున్న సంస్థలు సాధ్యమైనంత త్వరగా పెట్టుబడులు పెట్టేలా చూసే బాధ్యత అటు ప్రభుత్వం, ఇటు సీఆర్‌డీఏ తీసుకోవాల్సి ఉంది. జాతీయ, అంతర్జాతీయ సంస్థలు అమరావతి రాజధానిలో పెట్టుబడులు పెట్టేందుకు సీఆర్‌డీఏతో ఒప్పందం చేసుకోవడంతో వాటి నిర్మాణ దశ, పూర్తి అయిన తర్వాత వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. అలానే అనుబంధంగా ఆయా సంస్థలకు ముడిసరుకులు సరఫరా చేసే సంస్థల ద్వారా కూడా ఉద్యోగాలు లభిస్తాయని అధికారవర్గాలు తెలిపాయి.

రూ.250 కోట్ల పెట్టుబడితో టైటాన్

రాజధాని అమరావతిలో మరో సంస్థ కొలువుదీరనున్నది. ముంబైకి చెందిన టైటాన్ ఇన్‌టెక్ సంస్థ ఎలక్ట్రానిక్స్ డిస్‌ప్లే తయారీ సంస్థను అమరావతి పరిధిలో ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఏపీఈడీబీ)తో శుక్రవారం ఒప్పందం చేసుకుంది. విద్యుత్ ఉపకరణాలకు అవసరమైన అత్యాధునిక డిస్‌ప్లే తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నది. రూ.250 కోట్ల పెట్టుబడితో 20 ఎకరాల్లో సంస్థను ఏర్పాటు చేస్తామని దక్షిణ కొరియాకు చెందిన ప్రతినిధులు తెలిపారు. ఇక్కడ మినీ, మైక్రో ఎల్ఈడీ బ్యాక్‌లిడ్ మాడ్యూల్స్, అడ్వాన్స్‌డ్ కంట్రోలర్లు, 2డీ/3డీ వీడియో ఇంజన్లు రూపొందిస్తారు.

మిల్లెట్ ప్రాసెసింగ్‌తో గ్రామీణ యువతకు ఉపాధి


మాట్లాడుతున్న డాక్టర్ డీడీ స్మిత్

బాపట్ల, నవంబరు 14(ఆంధ్రజ్యోతి) : డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో కుటీర పరిశ్రమ మిల్లెట్ ప్రాసెసింగ్ ద్వారా గ్రామీణ యువతకు ఉపాధిపై శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం అసోసియేట్ డీన్ డాక్టర్ డీడీ స్మిత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లెట్‌లకు పెరుగుతున్న డిమాండ్, వాటి పోషక విలువ వృద్ధి ఉత్పత్తుల రూపంలో మార్కెట్ విస్తరణకు అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న స్థాయి ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్‌లు స్థాపించటం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. పీఎంఎఫ్ఎంఈ, పీఎంకేయూ ఎస్‌యూఎం, పీఎంఈజీపీ, ఎంఎస్ఎంఈ కింద ప్రాసెసింగ్ యూనిట్‌లకు రుణాలు సబ్సిడీలు లభిస్తాయని తెలిపారు. యువత ఈ అవకాశాలను ఉపయోగించుకొని సులభంగా వ్యాపారం ప్రారంభించవచ్చునని తెలిపారు. ప్రాసెసింగ్ నిపుణులు డాక్టర్ విష్ణువర్ధన్, డాక్టర్ జి.రవిబాబు, డాక్టర్ బి.శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ కేవీఎస్.రామిరెడ్డి డాక్టర్ కె.లావణ్య, పి.పద్మతులసీ పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర


● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.00 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	122, 132, 142
చికెన్ విత్ స్కిన్(కిలో)	230.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	240.00

జిల్లా హాకీ జట్టుకు.. 'ఎస్ఎస్ఎన్' విద్యార్థి ఎంపిక


షేక్ అమిత్ (ఫైల్ ఫొటో)

నరసరావుపేట టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థి షేక్ అమిత్ ఉమ్మడి గుంటూరు జిల్లా హాకీ జట్టుకు ఎంపిక అయ్యాడని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంఎస్ సుధీర్ శుక్రవారం తెలిపారు. నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 10న జరిగిన అండర్-19 స్కూల్ గేమ్స్ పెడరేషన్ పోటీలలో ప్రతిభ చాటి ఈ ఘనత సాధించాడన్నారు. ఈ నెల 22న విశాఖపట్నంలో రాష్ట్రస్థాయిలో జరిగే అంతర జిల్లాల హాకీ పోటీలలో గుంటూరు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడన్నారు. షేక్ అమిత్‌ను కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్త, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాస సాయి, పీడీ డాక్టర్ యక్కల మధుసూదనరావు అభినందించారు.

40,126 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 34,160 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 40,026 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 7,698 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	10000	13500
334	10000	17300	ఏసీ కామన్ వెరైటీ		
నెంబరు. 5	10000	15000	334	10500	17000
273	10500	14000	నెంబరు. 5	10000	15200
341	10000	17000	273	----	----
4884	----	----	341	10000	17500
సూపర్ 10	----	----	4884	11000	14500
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	16000	తేజ	10000	15300
షార్క్-1	----	----	బ్యాడిగి	10000	17500
బ్యాడిగి	10500	17500	దేవనూరు డీలక్స్	10500	16500
దేవనూరు డీలక్స్	10500	16400	తాలుకాయలు	5000	8800

వ్యవసాయ, డ్వాక్రా రుణాలకు ప్రాధాన్యం

● సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ఎం


మాట్లాడుతున్న ఆర్ఎం వెంకటేశ్వరరావు

వేమూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ పరిధిలోని 12 జిల్లాల్లో ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.3,574 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు బ్యాంక్ రీజినల్ మేనేజర్ వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం వేమూరు, చదలవాడ బ్రాంచ్‌ల పరిధిలోని డ్వాక్రా గ్రూపులకు రూ. కోటి రుణాలను పంపిణీ కార్యక్రమాన్ని వేమూరులో నిర్వహించారు. జోనల్ పరిధిలో రుణాలు మంజూరును పరిశీలిస్తే తమ బ్యాంకు అగ్రస్థానంలో గుర్తింపు పొందిందని ఆర్ఎం ఈ సందర్భంగా తెలిపారు. గతేడాది రూ. 3 వేల కోట్ల రుణాలు ఇచ్చామని తెలిపారు. వీటిలో డ్వాక్రా రుణాలురూ.300 కోట్లు, వ్యవసాయ రుణాలు రూ.1,980 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. డిసెంబరు నెలాఖరులోగా రుణాలు పొందే వారికి ప్రాసెసింగ్ చార్జీలు రద్దు చేయడం జరిగిందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రైస్ మిల్లులు, పౌల్ట్రీలు, గిడ్డంగులు నిర్మాణాలకు రూ.7.90 వడ్డీకి రుణాలను అందిస్తున్నామన్నారు. వేమూరు, చదలవాడ బ్రాంచ్‌ల పరిధిలో రైస్ మిల్లులు, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలకు ముందుకు వస్తే వారికి రుణ సదుపాయం కల్పించి సహకరిస్తామన్నారు. ఈ రెండు బ్రాంచ్‌ల పరిధి నుంచి ఐదు గ్రూపులకు చెందిన 50 మంది డ్వాక్రా మహిళలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు చొప్పున రూ.కోటి రుణాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. వివిధ పథకాల గురించి డ్వాక్రా మహిళలు రైతులు, వ్యాపారులకు సదస్సు నిర్వహించి అవగాహన కల్పించారు. చీఫ్ మేనేజర్ కృష్ణప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ హరీష్, ఎంపీడీవో పెద్దింటి రవికుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రేమ్‌సాగర్, ఏపీఎం శోభన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్లను బలోపేతం చేయాలి

అమరావతి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ సెంటర్ల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ప్రీస్కూల్ పిల్లలకు కూడా 'తల్లికి వందనం' ఇవ్వాలని, లబ్ధిదారులకు ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాల్లో వినతిపత్రాలు అందజేసింది. ప్రీస్కూల్ పిల్లలు తగ్గిపోతున్నారన్న కారణం చూపి.. అంగన్వాడీ సెంటర్ల విలీనానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బేబిరాణి, సుబ్బరావమ్మ అన్నారు. మెనూ పరిమాణాన్ని కూడా పెంచాలని డిమాండ్ చేశారు.

రబీలో ఆరుతడి పంటలే వేయండి

● కృష్ణా డెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజనీర్ సూచన

అమరావతి, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రబీ కాలంలో కృష్ణా డెల్టా పరిధిలో ఆరుతడి పంటలు మాత్రమే వేయాలని రైతులకు కృష్ణా డెల్టా సిస్టమ్ చీఫ్ ఇంజనీర్ సూచించారు. నాగార్జునసాగర్‌లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేయాలన్నారు. మొత్తంగా 228 టీఎంసీల కృష్ణా జలాలకుగాను ప్రస్తుతం 158 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో నదీ ప్రవాహం తగ్గితే.. వరి పంటకు సాగునీరు అందే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. వరి పంట వేస్తే తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.


జ్యోతి వెలిగించి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

గ్రంథాలయాలు భవిష్యత్తుకు వారధులు

● పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు(విద్య), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): భవిష్యత్తు తరాలకు గ్రంథాలయాలు వారధులుగా నిలుస్తాయని పశ్చిమ ఎమ్మెల్యే మాధవి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశం లో ఆమె మాట్లాడారు. గ్రంథాలయాలను యువత, విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ గ్రంథాలయాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని కలెక్టర్ తమీం అన్సారియా అన్నారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో లైబ్రరీల అభివృద్ధి వేగంగా జరుగుతోందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి సుబ్బరత్నమ్మ పాల్గొన్నారు. సందర్భంగా ర్యాలీని మాధవి ప్రారంభించారు

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

గుంటూరు(తూర్పు), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): నగరంలో పలు శాఖల్లో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బృందావన్‌గార్డెన్, ఎస్వీ ఎన్ కాలనీ, పట్టాభిపురం ఇతర శాఖల్లో కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరై ప్రారంభించారు. స్థానిక బృందావన్‌గార్డెన్స్ గ్రంథాలయ శాఖలో వారోత్సవాలను మాజీ రాజ్యసభసభ్యుడు డాక్టర్ యలమంచిలి శివాజీ, గ్రంథాలయ కమిటీ సభ్యులు చావ బోసు, రావెల సాంబశివరావు, నల్లమోతు రామారావు, సీహెచ్ శ్రీనివాసరావు, ఎన్.సాంబశివరావు. ఏ.మోహనరెడ్డి, ఏవీకే సుజాత ప్రారంభించి, పుస్తక పఠనం, గ్రంథాలయ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం గ్రంథాలయాధికారి బి.శకుంతల ఆధ్వర్యంలో డాక్టర్ యలమంచిలి శివాజీని ఘనంగా సత్కరించారు. ఎస్వీఎన్ కాలనీలోని గ్రంథాలయ వారోత్సవాలను విశ్రాంత ఆర్బీఐ అధికారి వై వెంకటేశ్వర్లు, విశ్రాంత బ్యాంకు మేనేజర్లు నయీమ్, శివరామకృష్ణ ప్రారంభించగా కార్యక్రమాల్ని గ్రంథాలయ పాలకులు పి.సత్య శిరీష పర్యవేక్షించారు.

పారిశుధ్య పనుల నిర్వహణలో అలసత్వాన్ని సహించం

● కమిషనర్ పులి శ్రీనివాసులు


మురుగు కాలువ గుంతను పరిశీలిస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు (కార్పొరేషన్), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య పనుల నిర్వహణలో అలసత్వాన్ని సహించబోమని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్మికులు, కార్యదర్శులు, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శుక్రవారం ఎస్వీఎన్ కాలనీ, నాయుడుపేట, గౌతమినగర్, ముత్యాలరెడ్డినగర్, రెడ్డిపాలెం, ఉద్యోగనగర్ ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించి, పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ తొలుత ఎస్వీఎన్‌కాలనీ మెయిన్‌రోడ్‌లోని డ్రెయిన్ చెత్త, వ్యర్థాలతో నిండి మురుగు నిలిచి ఉండడం గమనించి, సంబంధిత శానిటేషన్ కార్యదర్శి, ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసి, డ్రెయిన్లు శుభ్రం చేయకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. పర్యటనలో ఎస్ఈ (ఇన్‌చార్జి) సుందర్రామిరెడ్డి, కార్పొరేటర్లు వి.శ్రీరాం ప్రసాద్, ఏ.వెంకటరెడ్డి, డీఈఈ రమేష్‌బాబు, ఎస్ఎస్‌లు ప్రసాద్, ఐజాక్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఓటర్ల మ్యాపింగ్‌లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) 2025లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ చేయడంలో నిర్లక్ష్యంగా ఉండే బీఎల్‌వోల పై కఠిన చర్యలు తీసుకుంటామని, మ్యాపింగ్ పురోగతిపై ప్రతి 2గంటలకు నివేదిక ఇవ్వాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ(95) ఈఆర్‌వో, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సూపర్‌వైజర్లను ఆదేశించారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ (94) నియోజకవర్గ ఈఆర్ వో, నగర అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి శ్యామలానగర్ గేటు దగ్గరలోని 99 నుంచి 104 వరకు సచివాలయాలు, రామిరెడ్డితోటలోని 32, 33, 38 వార్డ్ సచివాల యాల పరిధిలో జరుగుతున్న మ్యాపింగ్‌ని కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు.

కమిషనర్ మాట్లాడుతూ మ్యాపింగ్‌ని క్షేత్రస్థాయిలో వేగంగా చేసేలా సూపర్వైజరీ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. పురపాలకసేవలను, ప్రభుత్వ సేవలను ఇంటి నుంచే ఫోన్ ద్వారా పొందడానికి వీలుగా రూపొందించిన పురమిత్ర యాప్, మన మిత్ర వాట్సాప్ (9552300009)ని నగర ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. సుమారు 800 రకాల ప్రభుత్వసేవలను మన మిత్ర వాట్సాప్ నంబర్ ద్వారా పొందేలా రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. అందులో ప్రధానంగా ఆర్టీసీ, పీజీఆర్ఎస్, ఆర్టీజీఎస్, రెవెన్యూ, పురపాలన, సీఎం రిలీఫ్ ఫండ్, విద్య, పైన్స్ టీటీడీ, ఆర్టీవో, పౌర సరఫరాల శాఖలకు సంబంధించిన సేవలను పొందవచ్చన్నారు. కనుక నగర ప్రజలు పురమిత్ర, మన మిత్రలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మోదీ పనితీరుకు నిదర్శనమే బిహార్ ఫలితాలు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు

గుంటూరు(తూర్పు), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమ ర్థవంతంగా అమలు చేసిన ప్రధాని మోదీ పనితీరుకు నిదర్శనమే బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అన్నారు. బిహార్‌లో ఎన్డీఏ కూటమి విజయం సాధించిన సందర్భంగా స్థానిక హిమని సెంటర్లో బీజేపీ ఆధ్వ ర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. హిందు కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దర్శనపు శ్రీనివాస్, యడ్లపాటి స్వరూపరాణి, కొక్కెర శ్రీనివాస్, భీమినేని చంద్రశేఖర్, ఈదర శ్రీనివాసరెడ్డి, పాలపాటి రవికుమార్, వెలగలేటి గంగాధర్, తాడువాయి రామకృష్ణ, కుమార్ గౌడ్, వైవీ సుబ్బారావు, బజరంగ్ రామకృష్ణ, శ్రావణకుమారి, మంత్రి సుగుణ, కత్తి మేరీ సరోజిని పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ పోటీల్లో ఏసీఎంఈ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు(విద్య), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ స్కూల్ బాస్కెట్ బాల్ పోటీల్లో పొత్తూరులోని ఏసీఎంఈ స్కూల్ విద్యార్థులు డైరెక్టర్ నందమూరి కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో తమ విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారని వివరించారు విద్యార్థులను మున్సిపల్ నందమూరి దీప్తి తదితరులు అభినందించారు.


పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

టీడీపీతోనే మైనార్టీల సంక్షేమం : అబ్దుల్ గని

గుంటూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి రుజువైందని టీడీపీ గుంటూరు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ గని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి అధికారంలోకి రాగానే గడచిన రంజాన్ పండుగ సందర్భంగా పేష్ ఇమామ్, మౌజన్లకు పెండింగ్ ఉన్న ఆరు నెలలు వేతనాలు విడుదల చేశారన్నారు. మైనార్టీలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని అన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ ఇవ్వాలి : కలెక్టర్


పరిశ్రమల మండలి సమావేశంలో పాల్గొన్న కలెక్టర్

గుంటూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించేందుకు అర్హత ఉన్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ కార్యక్ర మాలను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. పరిశ్ర మలు, ఎగుమతుల ప్రోత్సాహక మండలి(డీఐఈపీసీ) సమావేశం కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు అందిం చిన దరఖాస్తులను సంబంధిత శాఖలు నిర్దేశిత సమయంలో అనుమతులు జారీ చేయాలన్నారు. జిల్లాలో ప్రతిపాదిత పారిశ్రామిక క్లస్టర్లకు భూముల కేటాయింపు కోసం పరిశ్ర మలశాఖ అధికారులు రెవెన్యూ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకోవాలన్నారు. ఏపీఐఐసీ పరిధిలోని ఆటోనగర్లలో కేటాయించిన ప్లాట్లలో వ్యాపారాల మార్పు కోసం అనుమతుల మంజూరుకు నిర్దేశిత నిబంధనలను అధికారులు కచ్చితంగా పాటించాలన్నారు. జిల్లాలో పరిశ్రమలకు వివిధ రాయితీలకు సంబంధించిన 25 క్లెయిమ్‌లకు రూ.95,72,060 మంజూరు చేస్తూ కమిటీలో కలెక్టర్ ఆమోదించారు. ఈ సమావేశంలో డీఆర్వో ఖాజావలి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి, డీపీవో నాగసాయికుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చెన్నయ్య, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయలక్ష్మి, కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ నజీనా బేగం, జిల్లా ఉపాధి అధికారి దుర్గాబాయి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సంజీవరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న రాయపాటి గోపాలకృష్ణ

ఐడియేషన్ ఛాలెంజ్‌లో ఆర్‌వీఆర్‌జేసీ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు(విద్య), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన యుకే సంస్థ ఫస్ట్ జెన్ నిర్వహించిన జాతీయ స్థాయి ఐడియేషన్ ఛాలెంజ్‌లో చౌడవరంలోని ఆర్‌వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ రాయపాటి గోపాలకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశం నలుమూలల నుంచి 950 జట్లు పాల్గొన్న ఈ పోటీలో వినూత్న ఆవిష్కరణలతో 240 జట్లు రెండో రౌండ్‌కు అర్హత సాధించాయని తెలిపారు. ఈసీఈ విభాగం నుంచి పి.సాయి సృజన, సాయిప్రజ్ఞ, వి.ఇందిరా ఈశ్వరి లక్ష్మి, ఎస్.కె.ఎమ్. ప్యారి జాన్ విద్యార్థులు ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్ స్మార్ట్ సోలార్ పవర్ అనే ఆవిష్కరణ ఆలోచ నను ప్రదర్శించగా, సివిల్ విభాగం నుంచి అప్పాజీ అరికపూడి స్మార్ట్ డ్రైనేజ్ సిస్టమ్ ఆవిష్కరణ ఆలోచనతో తమ ప్రతిభను చాటారని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు రూ.20 వేల నగదుతో పాటు సర్టిఫికెట్లు సాధించినట్లు వివరించారు. విద్యార్థులను ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు క్రీడా స్ఫూర్తి ఉండాలి

● డ్రగ్ కంట్రోల్ ఆఫీసర్ విజయలక్ష్మి


గుంటూరు(విద్య), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే క్రీడాస్ఫూర్తిని పెంపొందించేలా పాఠశాలల యాజమాన్యాలు కృషి చేయాలని బాపట్ల జిల్లా డ్రగ్ కంట్రోల్ ఆఫీసర్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం రింగ్ రోడ్డులోని భాష్యం బ్లూమ్స్‌లో వార్షిక క్రీడా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మా ట్లాడారు. విజయలక్ష్మి మాట్లాడుతూ క్రీడలు కేవలం పతకాల కోసమే కాదని మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు. క్రీడలు వ్యక్తిత్వాన్ని, గౌరవాన్ని, నిజాయితీని పెంపొం దిస్తాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కొమ్మినేని, ప్రిన్సిపాల్ గిరిజారాణి, జడ్ఈవో వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న విజయలక్ష్మి తదితరులు

మెరుగైన జీవన విధానంతోనే డయాబెటిస్ నివారణ

గుంటూరు(విద్య), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మెరుగైన జీవన విధానంతోనే దయా బెటిస్‌ను ప్రాథమిక స్థాయిలోనే అడ్డుకోవచ్చునని చేబ్రోలు హనుమయ్య ఫార్మా సూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర అన్నారు. శుక్రవారం కళాశాలలో ఎన్ఎస్ ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో డయాబెటిస్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు సందర్భం గా ప్రిన్సిపాల్ డాక్టర్ విద్యాధర మాట్లాడుతూ యువత ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా కృషి చేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి విస్తృత ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చౌడవరం గ్రామ సచివాలయం ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

వ్యాయామంతో మధుమేహం నియంత్రణ

గుంటూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): వ్యాయామం, సమతుల్య ఆహారంతో మధుమే హాన్ని నియంత్రించవచ్చని డాక్టర్ రామ్‌కుమార్ అన్నారు. స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లో ప్రపంచ మధుమేహ దినోత్సవ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధిక బరువు సమస్య నుంచి బయటపడాలని సూచించారు. భోజనంలో రైస్ తగ్గించి, కురగాయలు, ప్రొటీన్ స్థాయి పెంచాలన్నారు. మధమేహ రహిత సమాజంకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరోజ, కమల తదితరులు పాల్గొన్నారు.

నృత్య పోటీలు ప్రారంభం

గుంటూరు(తూర్పు), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, అన్నమయ్య కళావేదికపై శ్రీసాయిమంజీర కూచిపూడి ఆర్ట్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాజ సత్యవతీదేవి, లక్ష్మీనరసింహారావు మెమోరియల్ బాల కళావేదిక 16వ చిల్డ్రన్ డాన్స్ ఒలంపియాడ్ నృత్య పోటీలు ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి ప్రేక్షకులను అలరించాయి. పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శనలకు బాల కళారత్న పురస్కారాన్ని డాక్టర్ ఖాజా వెంకట సుబ్రహ్మ ణ్యం అందజేశారు. సభలో డాక్టర్ భూసరపల్లి వెంకటేశ్వర్లు, చిటిపోతు మస్తానయ్య పాల్గొన్నారు. కార్యక్రమాల్ని వెంకటగిరి నాగలక్ష్మి, తాళ్లూరి ధరణి పర్యవేక్షించారు.

16న జిల్లా జూడో సీనియర్ క్రీడాకారుల ఎంపికలు

గుంటూరు(క్రీడలు), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా జూడో ప్లేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ స్టేడియంలో ఈనెల 16వ తేదీన గుంటూరు జిల్లా జూడో సీనియర్ క్రీడాకారుల ఎంపికలు జరుగుతాయని సంఘం కార్యదర్శి కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో ఎంపికైన జూడో జట్టు క్రీడాకారులు కాకినాడలో ఈ నెల 22,23వ తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. జిల్లా ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు 16వ తేదీ ఉదయం 10 గంటలకు బీఆర్ స్టేడియంలో ఆధార్‌కార్డు, వయసు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు.

సీతారామయ్య హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

గుంటూరు(కార్పొరేషన్), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక లక్ష్మీపురంలోని శ్రీపాటి బండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది బాలలుగా మారిపోయి విద్యార్థులకు తమ నృత్యాలతో, నాటకాలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కమి టీ గౌరవ అధ్యక్షుడు యలమంచిలి శివాజీ మాట్లాడుతూ నెహ్రూకి పిల్లలతో ఉన్న అనుబంధాన్ని తెలియజేశారు. పాఠశాల సెక్రటరీ, కరెస్పాండంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ మాట్లాడుతూ పిల్లలే దేశభవిష్యత్తు అని, వారు బాగా చదివి లక్ష్యాలు ఏర్పరుచుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని తెలిపారు. పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


బాలల దినోత్సవంలో పాల్గొన్న సెక్రటరీ పాటిబండ్ల విష్ణువర్ధన్ తదితరులు

కేఎల్‌పీ స్కూల్లో...

గుంటూరు విద్య, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక జేకేసీ కళాశాల రోడ్డులోని కేఎల్‌పీ పబ్లిక్ స్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పాఠశాల కార్యదర్శి డాక్టర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చాచా నెహ్రూ స్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీ రత్తయ్య అకాడమిక్ కో ఆర్డినేటర్ బి శైలజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

సుమేధా స్కూల్లో ..

స్థానిక ఎన్జీవో కాలనీలోని సుమేధ స్కూల్లో శుక్రవారం బాలోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మలినేని విద్యా సంస్థల చైర్మన్ మల్లినేని పెరుమాళ్ళు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడా సాంస్కృతిక కళా రంగాల్లో ప్రతిభ చాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా 37 విభాగాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎం.చంద్రశేఖర్‌రెడ్డి ప్రిన్సిపాల్ రాంబాబు, డీకే బిర్లా గ్రూప్ ప్రతినిధి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధుమేహ నియంత్రణపై దృష్టి సారించాలి

● జీఎంసీ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు

గుంటూరు మెడికల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): నేటి సమాజ పరిస్థితుల దృష్ట్యా చిన్న వయస్సు నుంచే ప్రతి ఒక్కరూ మధుమేహం బారిన పడకుండా శాస్త్రీయ అవగాహనతో ముందు జాగ్రత్తలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. శుక్రవారం "ప్రపంచ మధుమేహ నిరోధక దినం" సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో అమరావతి రోడ్ లోని తన్విక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మధుమేహ ఉచిత పరీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు జి నందకిషోర్ మాట్లాడుతూ మధుమేహంపై ప్రజల్లో అవగాహన కలిగించడం ద్వారా నియంత్రించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐఎంఏ నగర అధ్యక్షుడు డాక్టర్ సేవ కుమార్, సమన్వయకర్తలు డాక్టర్ ఈదర కృష్ణమూర్తి ,డాక్టర్ డి. అమరలింగేశ్వరరావు మధుమేహ పరీక్షా శిబిరంలో జి. మణికుమార్, యు. కార్తీక్, ఎస్. కిరణ్, ఎం.నాగార్జున, ఎన్.మహేష్ పాల్గొన్నారు. కార్యక్రమానికి వి సదాశివరావు, సత్యనారాయణ, డాక్టర్ రత్నారావు, సాగర్ తదితరులు సహకారం అందించారు.

మధుమేహ రాజధానిగా భారతదేశం

● డాక్టర్ రోహిణి రత్నశ్రీ వెల్లడి

గుంటూరు మెడికల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే మధుమేహ రోగుల రాజధానిగా భారతదేశం రూపుదాలుస్తోందని జిల్లా నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (ఎన్‌సీ డీ) కార్యనిర్వాహణాధికారి డాక్టర్ రోహిణి రత్నశ్రీ ఆందోళన వ్యక్తం చేశారు. వరల్డ్ డయా బెటిస్ డే సందర్భంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఆవరణలో నిర్వ హించిన ప్రత్యేక వైద్యశిబిరంలో ఆమె ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరో గ్య శాఖ కార్యాలయంలో పని చేసే 125 మంది సిబ్బందికి షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ రోహిణి రత్నశ్రీ.. డయాబె టిస్‌పై అవగాహన, నివారణ ప్రాముఖ్యం, జీవనశైలిలో మార్పులు తదితర అంశాలపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించినారు. కార్యక్రమంలో జిల్లా ఎన్‌సీడీ కన్సల్టెంట్ కె.గిరి ధర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): విద్యుత్‌లైన్‌ల నిర్వహణలో భాగంగా శనివా రం పట్టాభిపురం డీఆర్‌ఎం కార్యాలయం రోడ్డు, ఎన్‌సీసీ అపార్ట్‌మెంట్స్, ఎస్‌వీఎన్ కాలనీ, జేకేసీ నగర్, మారుతీనగర్, స్తంభాలగరువు ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యా హ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిప్యూటీ ఈఈ గురవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

గుంటూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఊరు, పేరు, చిరునామా తెలియని సుమా రు 55 సంవత్సరాలు వయస్సు కలిగిన వ్యక్తి ఈ నెల 9న జీజీహెచ్ క్యాజువాలిటీ ముం దు టీ షాప్ వెనుక వైపు అనారోగ్యంతో పడిపోయి ఉండగా చుట్టు పక్కలవారు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని క్యాజువాలిటీలో చేర్పించారు. దీంతో ఆ వ్యక్తి చికిత్స పొందుతూ చనిపోయాడన్నారు. పోలీసువారికి సమాచారం రాగా కొత్తపేట పోలీస్ వారు సద రు మృతదేహాన్ని శవాగారంలో భద్రపరచినట్లు అధికారులు తెలిపారు.

● ఊరు, పేరు, చిరునామా తెలియని సుమారు 45 సంవత్సరాలు వయస్సు కలిగిన వ్యక్తి నాజ్ సెంటర్ వద్ద గల 7 హిల్స్ మెడికల్ షాపు వద్ద పడి ఉండగా అక్కడి వారు పోలీసు వారికి సమాచారం ఇచ్చారు. దీంతో కొత్తపేట పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసు పత్రి నందు శవాగారంలో భద్రపరచారు. మృతులను గుర్తించిన వారు కొత్తపేట సీఐకు 8688831320లో తెలియజేయాలన్నారు.


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, పక్కన మేయర్ తదితరులు

రాష్ట్రంలో అభివృద్ధి విప్లవం

● అభివృద్ధితోపాటు సంక్షేమానికి ప్రాధాన్యం

● మేయర్ కోవెలమూడి, ఎమ్మెల్యే నసీర్

గుంటూరు కార్పొరేషన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అభివృద్ధి విప్లవం కొనసాగుతోందని, అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు నడుస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక కరీముల్లా నగర్‌లో 1.17 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి నగర మేయర్ కోవెలమూడి రవీంద్రతో కలిసి ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియో జకవర్గంలో గుంతల రోడ్లు ఇకపై ఎక్కడా కనిపించని చెప్పారు. ఒకవైపు సీఎం చంద్ర బాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం వస్తోందని, లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు రాష్ట్రా నికి క్యూ కడుతున్నారని చెప్పారు. తూర్పు నియోజకవర్గంలోనూ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు తాము ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందడుగు వేస్తున్నామన్నారు. ఇప్పటికే జాబ్ మేళా వంటి కార్యక్రమాలు నిర్వహించి వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పారు. కార్యక్రమంలో మల్లెంపూడి శ్రీను, డివిజన్ అధ్యక్షులు బ్రహ్మసాని శ్రీనివాస్, ఏడుకొండలు, అబ్బాస్ అలీ, బాజీ, సరోజ,శ్రీకాంత్, గోపి, రహమతునిసి, శ్రీను, సైదా, దుర్గ, శ్రీలక్ష్మి, బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి క్షణం ప్రజలకు అందుబాటులో ఉంటా

● పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి

గుంటూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి క్షణం అందుబాటులో ఉంటానని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి చెప్పారు. గుంటూరులోని తన కార్యాలయంలో శుక్రవారం ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే కూట మి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని చెప్పారు. ప్రజల అర్జీలు స్వీకరించి, సంబంధిత శాఖల కు అనుసంధానం చేసి, వారికి తక్షణ ఉపశమనం కలిగించేందుకు అన్ని ప్రజా ప్రతినిధు లు కృషి చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గంలో ప్రతి శుక్రవారం గ్రీవెన్స్‌డే నిర్వహిస్తూ, సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యేలా చూస్తామని ఆమె స్పష్టం చేశారు. నియోజక వర్గంలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని, మారుమూల ప్రాంతాల వరకు కూడా రోడ్లు వేశామని, జీటీ రోడ్ వంటి ప్రధాన రహదారుల విషయమై ఆర్‌అండ్‌బీ శాఖ ఇప్పటికే అంచనాలు రూపొందించి, నిధుల కోసం ఎదురు చూస్తు న్నారని తెలిపారు. ప్రజలకు సేవ అందించడంలో సహకరిస్తున్న అధికారులు, సిబ్బంది, కార్యకర్తలందరికీ ఎమ్మెల్యే గళ్లా మాధవి ధన్యవాదాలు తెలిపారు.

చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం : జడ్పీ సీఈవో

గుంటూరు(విద్య), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని జడ్పీ సీఈవో జ్యోతి బసు అన్నారు. శుక్రవారం కలెక్టర్ బంగ్లా రోడ్డులోని భారతీయ విద్యాభవన్లో వార్షిక క్రీడో త్సవాలు ప్రారంభం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ పి.రామచంద్రరాజు అధ్యక్షత వహించారు. క్రీడాభివృద్ధికి ప్రతి పాఠశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడి నుంచి దూరం కావడంతో పాటు మానసిక ఉల్లాసం క్రీడల ద్వారా వస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కోశాధికారి కే రామ సుభాష్, ఎస్వీఎస్ లక్ష్మీనారాయణ ప్రిన్సిపాల్ హేమాంబ హెచ్ఎం ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో నెహ్రూ పాత్ర ఎనలేనిది : కాంగ్రెస్

గుంటూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): తొలి ప్రధానిగా దేశాభివృద్ధిలో జవహర్‌లాల్ నెహ్రూ పాత్ర ఎనలేనిదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చిలకా విజయ్‌కుమార్ అన్నారు. రాజీవ్‌గాంధీ భవన్‌లో నెహ్రూ జయంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది. మాజీ ఎమ్మెల్యేలు షేక్ మస్తాన్‌వలి, లింగంశెట్టి ఈశ్వరరావులు పలువురు నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నెహ్రూ పాలనలో సమానత్వం, ప్రజాస్వామి విలువలకు పునాదులు వేశారన్నారు. కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు జాన్‌బాబు, బిక్కా సునీల్, గద్దం పాల్‌విజయ్‌కుమార్, రత్తయ్య, మోషే, నాగేశ్వరరావు, మైలా కిరణ్ తదితరులున్నారు.

ఉద్యోగ, ఉపాధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

గుంటూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో జరిగే రెండు రోజుల సీఐఐ భాగస్వామ్య సదస్సులో రాష్ట్ర ప్రభుత్వం 410 సంస్థలతో ఒప్పందం చేసుకుంటోందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కసుకుర్తి హనుమంతరావు తెలిపారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పనే ధ్యేయంగా 9.76 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తాయని, ఈ సంస్థల ద్వారా 7.48 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి చం ద్రబాబు, మంత్రి లోకేశ్ చొరవతోనే ఇది సాధ్యమైందన్నారు.

విపత్తుల వేళ ప్రాణరక్షణపై అవగాహన అవసరం



ప్రదర్శనకు హాజరైన రైల్వే అధికారులు

● రైల్వే ఏడీఆర్ఎం ఎడ్విన్

తెనాలి క్రైం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): అనుకోని విపత్తుల నుంచి బయటపడి ప్రాణాలు కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరికీ కొంతైనా అవగాహన అవసరమని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ ఏడీఆర్ఎం పీఈ ఎడ్విన్ పేర్కొన్నారు. శుక్రవారం తెనాలి రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు, విద్యార్థులకు అనుకోని ప్రమాద నుంచి రక్షణ పొందే విధానాలపై మాక్ డ్రిల్ నిర్వహించారు. దక్షిణ మధ్య రైల్వే విజయవాడ సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ సిబ్బంది ప్రదర్శించిన ఈ కార్యక్రమానికి ఏడీఆర్ఎం ఎడ్విన్, డీఎఫ్ఎం పీవీ రామిరెడ్డి, డీవోఎంజీ ఎం.దినేష్ కుమార్, సికింద్రాబాద్ రైల్వే నిలయం టి.సుధీర్‌బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన మాక్ డ్రిల్‌లో బ్లాంబు బ్లాస్ట్, అగ్ని ప్రమాదాలు, ప్రాథమిక చికిత్స విధానాలు, గ్యాస్ లీక్ ప్రమాదాలు, రైలులో అప్రమత్తత వంటి వాటిపై అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు. స్టేషన్ సూపరింటెండెంట్ పీవీ రమణ, స్థానిక రైల్వే అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



ప్రమాద సమయంలో రక్షణపై డెమో


బాంబు బ్లాస్ట్ డెమో


చేజర్ల కపోతేశ్వరస్వామి ఆలయ ప్రదక్షిణ చేస్తున్న దక్షిణ మధ్యరైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజరు కె. పద్మజ

కపోతేశ్వరస్వామి దర్శనం మహా పుణ్యఫలం

● దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజరు కె.పద్మజ

నకరికల్లు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన ప్రముఖ శైవక్షేత్రం చేజర్ల కపోతేశ్వరస్వామిని దర్శించుకోవడం మహా పుణ్యఫలంగా భావిస్తున్నానని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ కె.పద్మజ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని చేజర్ల గ్రామంలో ఉన్న గంగా భ్రమరాంబ పార్వతీ సమేత కపోతేశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకస్వామి కొండకావూరి వెంకట్రామయ్యశర్మ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆమెను ఘనంగా సత్కరించారు. దేవాలయ ప్రాశస్త్యాన్ని, విశిష్టతను వివరించారు. కపోతేశ్వర ఆలయన సందర్శనకు దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారని.. చేజర్లకు ఐదు కిలోమీటర్ల దూరంలోని కుంకలగుంట లో రైల్వే స్టేషన్‌లో రైళ్లు ఆగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని యాత్రికులు ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ కె.పద్మజను కోరారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన పద్మజ తగు చర్యలు తీసుకుంటానని సమాధానం ఇచ్చారు. ఆలయ అధికారి చుండు గోవర్ధనరావు తదితరులు ఉన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న రామ్‌కుమార్‌మీనన్ తదితరులు

సుగంధ ద్రవ్యాల రంగంలో మరింత వృద్ధి సాధించాలి

● డబ్ల్యూఎస్‌వో చైర్మన్ రామ్‌కుమార్ మీనన్

గుంటూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): దేశంలో సుగంధ ద్రవ్యాల రంగంలో మరింత వృద్ధి సాధించేందుకు ప్రణాళికతో ముందుకు సాగాలని వరల్డ్ స్పైసెస్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూఎస్‌వో) చైర్మన్ రామ్‌కుమార్ మీనన్ సూచించారు. జాతీయ సుగంధ ద్రవ్యాల 4వ సదస్సు గుంటూరు రింగ్ రోడ్డులో శుక్రవారం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సుకు పలువురు పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మీనన్ మాట్లాడుతూ దేశంలో ఆహార భద్రతను బలోపేతం చేయడం, సుగంధ ద్రవ్యాల రంగంలో వృద్ధిని పెంచడం సమావేశం ప్రధాన లక్ష్యాలను వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా సుగంధ ద్రవ్యాలకు డిమాండ్ గణనీయంగా పెరుగుతున్న కీలకమైన సందర్భంలో పరిశ్రమ ఉందంటూ వ్యాపార స్థిరత్వాన్ని చాటుకోవాలని సూచించారు. సైంటిఫిక్ ప్యానెల్ ఆన్ పెస్టిసైడ్ రెసిడ్యూస్ చైర్మన్ డాక్టర్ పరేష్ షా మాట్లాడుతూ సుగంధ ద్రవ్యాల సరఫరా విధానం అమలు.. వృద్ధికి పునాది అని తెలిపారు. సుగంధ ద్రవ్యాల బోర్డు డైరెక్టర్ డాక్టర్ ఏబీ రమాశ్రీ రైతుల జీవనోపాధిని మార్చడంలో సాంకేతికత వ్యాప్తి పాత్రను వివరించారు. సాంకేతికతను పొలాల్లోకి తీసుకురావడం, విభిన్న ప్రాంతాలలో దానిని వ్యాప్తి చేయడం, రైతులు సృష్టించిన విలువలో వాటాను నిర్ధారించడం ఒక సవాలుగా మారిందన్నారు. రైతుల సంక్షేమం, అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాలి

● ఢిల్లీ పేలుళ్ల దృష్ట్యా మరింత పటిష్టపరచాలి
● రుణ సంస్థల రికవరీ ఏజెంట్లపై ప్రత్యేక దృష్టి
● నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. ఢిల్లీ పేలుళ్ల దృష్ట్యా ప్రాముఖ్యతను బట్టి భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాలన్నారు. ఈ మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన నేర సమీక్ష సమావేశంలో పలు అంశాలపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో బాంబు పేలుళ్ల ఘటనను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలన్నారు. సీఎం, మాజీ సీఎం నివాసాలు, హైకోర్టు, సచివాలయం మొదలగు సున్నితమైన ప్రాంతాల్లో జిల్లా భద్రతా విభాగం క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అత్యంత భద్రత కలిగిన ఈ ప్రదేశాల్లో ప్రతి రెండు నెలలకోసారి.. భద్రత పరమైన తనిఖీలు క్షుణ్ణంగా చేపట్టి, సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. వీవీఐపీ, వీఐపీలు వెళ్లే మార్గాల్లో సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామం, మండలం పూర్తి సమాచారాన్ని సేకరించాలని సూచించారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్, హిస్టరీ షీట్లు, ఎన్నికల సమయంలో కేసులున్న ఉన్నవారిని బైండ్ ఓవర్ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కీలకమైన 10 మంది నేరస్తులను గుర్తించి, వారు తిరిగి నేరాలకు పాల్పడితే పీడీ చట్టం ప్రయోగించాలని, బెయిల్‌ని కూడా రద్దు చేయించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు సిబ్బంది మంచి ప్రవర్తన కలిగి ఉండేలా చూడాల్సిన బాధ్యత సదరు పోలీస్‌స్టేషన్ అధికారిపై ఉందన్నారు. పోలీస్ స్టేషన్ రిసెప్షన్ కౌంటర్‌లో మంచి నడవడిక, ప్రవర్తన కలిగిన పోలీస్ సిబ్బందిని నియమించాలన్నారు.


నేర సమీక్ష సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్

రికవరీ ఏజంట్లపై చర్యలు

ఇటీవల కాలంలో రుణ సంస్థల రికవరీ ఏజెంట్లు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు చాలా ఫిర్యాదులు అందుతున్నాయని ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. అటువంటి రికవరీ ఏజెంట్లకు సరైన కౌన్సెలింగ్ ఇచ్చి.. బైండ్ ఓవర్ చేయాలన్నారు. ఆ సంస్థల యజమానులు న్యాయ పరంగా వెళ్లే విధంగా అవగాహన కల్పించాలన్నారు. డయల్ 112 కాల్స్ పట్ల ప్రత్యేక దృష్టి సారించి.. పట్టణ ప్రాంతాల్లో 10 నిమిషాలు, గ్రామీణ ప్రాంతాల్లో 20 నిమిషాలు సదరు ఫోన్ కాల్‌కి హాజరై ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ప్రతి పోలీస్ సబ్ డివిజన్‌కి ఒక క్రైమ్ స్పాట్ వాహనాన్ని ఇచ్చామన్న ఎస్పీ.. నేరం జరిగినప్పుడు.. క్రైమ్ ప్రదేశంలో ఉన్న సాక్ష్యాధారాలను వాహనంలో ఉన్న ఆధునిక పరికరాలను ఉపయోగించి సమగ్రంగా సేకరించాలన్నారు. ఇలా పలు అంశాలపై ఎస్పీ వకుల్‌జిందాల్ క్షుణ్ణంగా చర్చించారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు ఎస్పీలు రమణమూర్తి, (అడ్మిన్) ఏటీఎస్ రవికుమార్, హనుమంతు (ఏఆర్), డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

వినియోగదారుల సంతృప్తి స్థాయిని పెంచాలి

● పీఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన కల్పించాలి
● ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి

గుంటూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల సంతృప్తి స్థాయిని పెంచేలా అధికారులు, సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీ సీపీడీసీఎల్) సీఎండీ పీ పుల్లారెడ్డి సూచించారు. పొన్నూరు రోడ్డులోని విద్యుత్ భవన్‌లో సంస్థ డైరక్టర్లు ఆవుల మురళీకృష్ణ యాదవ్ (టెక్నికల్), టీవీఎస్ఎన్ మూర్తి (ప్రాజెక్ట్), ఎస్.వెంకటేశ్వర్లు(ఫైనాన్స్)తో కలిసి గుంటూరు సర్కిల్ సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ సర్కిల్ పరిధిలోని గుంటూరు టౌన్-1, తెనాలి డివిజన్‌ల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇంటిపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటులో ప్రభుత్వ రాయితీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకంపై అవగాహన కల్పించాలని కోరారు. విద్యుత్ అంతరాయాలను పూర్తిగా నియంత్రించాలని, ట్రాన్స్‌ఫార్మర్స్ నిర్వహణలో నిర్లక్ష్యం వద్దన్నారు. అలానే విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన ఆర్‌డీఎస్ఎస్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌లను ఆదేశించారు. మరో వైపు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును పూర్తి స్థాయిలో చేయాలని, ప్రజలకు అవగాహన కల్పించి నచ్చచెప్పాలన్నారు. అలానే సర్కిల్ స్థాయిలో బకాయిలను పూర్తి స్థాయిలో వసూలు చేయాలని, ఇందులో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సమావేశంలో గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ చల్లా రమేష్, ఎస్ఏవో పాశం రామిరెడ్డి, ఆపరేషన్ ఈఈలు టి.శ్రీనివాసబాబు (గుంటూరు-1) సత్యనారాయణ (తెనాలి), పలువురు డీఈఈలు, ఏఈలు ఉన్నారు.


సమీక్షలో మాట్లాడుతున్న సీఎండీ పుల్లారెడ్డి, డైరెక్టర్స్ మురళీకృష్ణ, మూర్తి, వెంకటేశ్వర్లు

ప్రకాశం బ్యారేజి వద్ద స్వల్పంగా వరద ఉధృతి


ప్రకాశం బ్యారేజి దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు

తాడేపల్లి టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల తగ్గించడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది వరద ఉధృతి స్వల్పంగా కొనసాగుతోంది. ఎగువన పులిచింతల ప్రాజెక్టు, ప్రధాన వాగుల నుంచి 14,502 క్యూసెక్కుల వరద నీరు శుక్రవారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతుండగా.. 3,625 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటి మట్టం కొనసాగుతుండగా తూర్పు డెల్టా కాలువకు 5,017, పశ్చిమ డెల్టాకు 5,634, గుంటూరు ఛానల్‌కు 226 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు జేఈ తెలిపారు.

సాగర్‌లో 305.50 టీఎంసీలు

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయం నీటిమట్టం శుక్రవారం నాటికి 587.00 అడుగులు ఉంది. ఇది 305.50 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10వేలు, ఎడమ కాలువ ద్వారా 4,034, ఎస్ఎల్‌బీసీ ద్వారా 600, ఎల్ఎల్‌సి ద్వారా 300, మొత్తం ఔట్‌ఫ్లో 14,934 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 14,934 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

1.0682 ఎంయూల విద్యుదుత్పత్తి

రెంటచింతల: సత్రశాలలోని నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో గురువారం అర్ధరాత్రి 12 గంటల వరకు 1.0682 ఎంయూల విద్యుదుత్పత్తి జరిగినట్లు ఎస్ఈ కె.వెంకటరమణ చెప్పారు. ఎగువన సాగర్ నుంచి నీళ్లు రాకపోవడం వల్ల 20 రేడియల్ క్రస్ట్ గేట్లన్నీ మూసివేశామన్నారు. రిజర్వాయర్‌లో 74.13 మీటర్ల మేర నీరుండగా.. ఇది 6.1660 టీఎంసీలకు సమానమన్నారు.

సీఆర్డీఏ పరిధిలోని అక్రమ లేఅవుట్ల ధ్వంసం


సీఆర్డీఏ పరిధిలోని అనధికార లేఅవుట్‌ను ధ్వంసం చేయిస్తున్న అధికారులు

తుళ్లూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): సీఆర్డీఏ పరిధిలోని అక్రమ లేఅవుట్ల ధ్వంసం పక్రియ కొనసాగుతోంది. శుక్రవారం గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం నారాకోడూరులోని సర్వే నంబరు 469(పీ)లోని ఎకరం రెండు సెంట్లు, వడ్లమూడిలోని సర్వే నంబరు 307(పీ)లోని ఎకరం 60 సెంట్లు, పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం గండ్లూరులోని ఎల్‌పీఎం నంబరు 3092. సర్వే నంబరు 198/ఏ5 ఎకరం 75 సెంట్లు, భీమవరం గ్రామంలోని సర్వే నంబరు 286/3లో ఎకరం 2.82 సెంట్లు, కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లిలోని సర్వే నంబరు 442లోని 6 ఎకరాలలోని అనధికార లేఅవుట్లను సీఆర్డీఏ అధికారులు ధ్వంసం చేయించారు. సీఆర్డీఏ పరిధిలోని అనధికార లేఅవుట్లను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని రాజధాని అమరావతిలోని సీఆర్డీఏ కార్యాలయం ఒక ప్రకటనలో హెచ్చరించింది.



సోలారిష్టాలు

● 'సూర్యఘర్' యోజనకు బాలారిష్టాలు
● సిబిల్ స్కోర్‌తో ఆదిలోనే ఆటంకం
● పల్నాడులో 10 సోలార్ సెట్ల ఏర్పాటే లక్ష్యం..
● బ్యాంకర్లు సహకరించాలని కోరుతున్న విదుత్ శాఖ

నరసరావుపేట రూరల్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధాన మంత్రి సూర్యఘర్ బిజిలీ యోజన లక్ష్యానికి ఆదిలోనే ఆటంకం ఏర్పడుతోంది. సౌర ఫలకాల ఏర్పాటులో విద్యుత్‌శాఖ బాలారిష్టాలను ఎదుర్కొంటోంది. పల్నాడు జిల్లాలో 10 వేల సోలార్ సెట్ల ఏర్పాటే లక్ష్యంగా విద్యుత్ అధికారులు కృషి చేస్తున్నారు. కానీ, సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకుందా మని ముందుకొచ్చిన.. లబ్ధిదారుల్లో 80 శాతం మందికి సిబిల్ స్కోరు లేదంటూ బ్యాంకర్లు వెనకడుకు వేస్తున్నారు. మరికొంత మంది తమ ఇంటికి పూర్వీకుల పేరుతో ఇంటి పన్ను ఇప్పటికీ కడుతున్నారు. ప్రస్తుతం లబ్ధిదారుల పేరుమీద ఇంటి పేపర్లు ఉండాలన్న నిబంధన వారికి ప్రతిబంధకంగా మారుతోంది. 3 కిలోవాట్ సోలార్ సెట్ రూ.2,10,000 కాగా, కేంద్ర ప్రభుత్వం రూ.78వేలు రాయితీ అందిస్తోంది. మిగిలిన దానిలో లబ్ధిదారుని వాటా 10శాతం రూ.21వేలు చెల్లించాల్సి ఉంది. మిగిలిన రూ.1,32,000లను ఆయా గ్రామాల పరిధిలోని బ్యాంకు ద్వారా రుణం పొందాల్సి ఉంటుంది. సిబిల్ స్కోరు తక్కువగా ఉందని ఆయా బ్యాంకులు రుణాలను తిరస్కరించడంతో కేంద్ర ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది. సిబిల్ స్కోరుతో సంబంధం లేకుండా బ్యాంకులు రుణాలు మంజూరు చేయగలిగితే లబ్ధిదారులు మరింత ముందుకు వచ్చి సోలార్ సెట్లు ఏర్పాటు చేసుకుంటారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయి ఉన్నతాధికారులు బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి.. సోలార్ సెట్ల ఏర్పాటుకు రుణాలు మంజూరు చేయించాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

సమష్టి బాధ్యతతోనే మానవ హక్కుల రక్షణ

● నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ స్టేట్ చైర్మన్ డాక్టర్ శ్యామల జయ కోటిరెడ్డి


ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యులు

గుంటూరు(తూర్పు), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): మానవ హక్కుల పరిరక్షణ సమష్టి బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ స్టేట్ చైర్మన్ డాక్టర్ శ్యామల జయ కోటిరెడ్డి అన్నారు. స్థానిక కొరిటెపాడు, హ్యూమన్ రైట్స్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం గుంటూరు, పల్నాడు జిల్లాల కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘనలపై ఉపేక్షించవద్దని సూచించారు. బాధితులకు అండగా నిలబడి, న్యాయం జరిగే వరకు పోరాటం చేయాలన్నారు. ముఖ్య అతిథులు.. పారిశ్రామిక వేత్త ఉడుముల వెంకటేశ్వరరెడ్డి, రెడ్డి వసతి గృహ కార్యదర్శి కె.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ మానవ హక్కులపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఎం.వివేకానంద రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

అసాంఘిక కార్యకలాపాలపై టాస్క్ ఫోర్స్ బృందం దాడులు


పట్టుబడిన నిందితులతో జీఆర్పీ పోలీస్ అధికారులు, సిబ్బంది

గుంటూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందం శుక్రవారం దాడులు నిర్వహించింది. ఫిరంగిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోనీ తక్కెళ్లపాడు శివారులోని చెరువు వద్ద ఒక ఇంటిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 9 సెల్ ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. రూ.6,620 నగదు, రూ. 1,14,500 విలువైన కాయిన్‌లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదే విధంగా మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవులూరు గ్రామంలోని ఒక ఇంటిని అద్దెకు తీసుకుని ఆర్గనైజింగ్ వ్యభిచారం నిర్వహిస్తున్నారనే సమాచారంతో.. ఆకస్మిక దాడి నిర్వహించారు. ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ఆరు సెల్ ఫోన్లను సీజ్ చేశారు. జిల్లాలో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఎస్పీ వకుల్‌జిందాల్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

ప్రయాణికులే లక్ష్యంగా చోరీలు

బంగారు ఆభరణాలు దొంగలించిన ఆరుగురు నిందితులను గుంటూరు జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బంది.. గుంటూరు డీఎస్పీ పి.అక్కేశ్వర ఆధ్వర్యంలో చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ మేరు శుక్రవారం వివరాలను వెల్లడించారు. ఆరుగురూ ఒక గుంపుగా ఒంటరిగా ప్రయాణించే మహిళలను లక్ష్యంగా చేసుకొని.. బ్యాగుల్లోని బంగారు నగలు దొంగతనం చేస్తూ ఉంటారు. నిందితులు ఎర్రసాని గోవింద రాజు, ఎర్రసాని దుర్గాప్రసాద్, పెదాల రాజు, గిరాక వరలక్ష్మి, మెడ నరసమ్మ, కొడటి అమృతను అరెస్ట్ చేశారు. చోరీకి గురైన 75 గ్రాముల బంగారం విలువ సుమారు రూ.6,22,000గా లెక్కగట్టారు. నిందితులు పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన తాడేపల్లిగూడెం నివాసులుగా తేలింది. నిందితులు బస్టాండ్, రైల్వేస్టేషన్లు, హాస్పిటల్స్ వద్ద ముఖ్యంగా ఈ రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతుంటారు. నిందితులను పట్టుకున్న గుంటూరు జీఆర్పీ ఎస్ఐ దీపిక, ఆర్పీఎఫ్ ఎస్ఐ శీనివాస్‌రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది డీఎస్పీ అభినందించారు.

గోకుల క్షేత్రంలో నేటి నుంచి లక్ష దీపోత్సవం

మంగళగిరి సిటీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కార్తి క మాసం సందర్భం గా తాడేపల్లి మండ లం కొలనుకొం డలోని హరే కృష్ణ గోకుల క్షేత్రంలో శనివారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు లక్ష దీపో త్సవం జరుగు తుందని గోకుల క్షేత్రం ప్రెసిడెంట్ వంశీధర దాస తెలిపారు. లక్ష దీపోత్సవానికి సంబంధించిన గోడప్రతులను శుక్రవారం మంగళగిరిలోని అక్షయపాత్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రతిరోజు సాయంత్రం ఆరు గంటలకు అఖండదీపంతో ఉత్సవాలు ప్రారంభమ వుతాయన్నారు. అనంతరం శ్రీ రాధా గోకులానందుల పల్లకీ ఉత్సవం, ప్రవచనాలు, లక్ష దీపాల అలంకరణ, దామోదర హారతి, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కార్తిక మాసంలో నెయ్యి దీపం సమర్పించడం అత్యంత పుణ్యకార్యమని, భక్తులు ఆలయాన్ని సందర్శించి స్వామి వారి దర్శనం చేసుకుని, నెయ్యి దీపం సమర్పించాలని కోరారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, శాంతి, సమృద్ధి, సమాజంలో ఆధ్యాత్మికత పెంపొందిం చడమే లక్ష్యంగా లక్ష దీపోత్సవం జరుగుతుందన్నారు. కార్తిక లక్షదీప పూజలో పాల్గొన దలచినవారు 73992 25533 నంబరుకు సంప్ర దించాలని సూచించారు. వైస్‌ప్రెసిడెంట్ విలాస విగ్రహదాస, పీఆర్వో రఘునందన దాస పాల్గొన్నారు.


లక్ష దీపోత్సవం గోడప్రతులను ఆవిష్కరిస్తున్న వంశీధర దాస

రాజధాని రైతుల గ్రీవెన్స్‌కు ఐదు అర్జీలు

తుళ్లూరు నవంబరు 14 (ఆంధ్రజ్యోతి) : రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సీఆర్డీఏ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. పలువురు రాజధాని ప్రాంతవాసులు, రైతు కూలీలు తమ అర్జీలను గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్(జీఆర్ఎం) నోడల్ అధికారి పి.జయశ్రీకి అందజేశారు. అర్జీలను పరిష్కరిస్తామని నోడల్ అధికారి వారికి హామీ ఇచ్చారు. వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్ డేకు హాజరై అర్జీదారుల ఫిర్యాదులను పరిష్కరించారు. మిగిలినవి ఉన్న తాధికారులకు నివేదించి వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు, సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం వద్దని నోడల్ అధికారి సూచించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. అమరావతిలో భూ వ్యవహారాలు - డెవలప్మెంట్ ప్రమోషన్ - 1 ఎల్పీఎస్ ఇన్‌ఫ్రా- 1. సామాజిక సంక్షేమ విభాగం(ఇంజినీరింగ్) ఒకటి మొత్తం ఐదు అర్జీలు వచ్చాయి. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.ఎస్.భాగ్యరేఖ, జి.భీమారావు, ఎం.శేషిరెడ్డి, పి.పద్మావతి, బి.శ్రీనివాస్ నాయక్, ఎస్టేట్స్ విభాగ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే రవీంద్ర ప్రసాద్, సామాజిక సంక్షేమ విభాగ డీసీడీఓ బొర్రా శ్రీనివాసరావు, డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగ జోనల్ జాయింట్ డైరెక్టర్ సి.హెచ్. మధుసూదనరావు, తహసీల్దార్లు పాల్గొన్నారు.


గ్రీవెన్స్‌లో రైతుల అర్జీలను పరిశీలిస్తున్న నోడల్ అధికారి జయశ్రీ

పశ్చిమ డెల్టాకు 5634 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమ డెల్టాకు 5634 క్యూసెక్కులనీరు శుక్రవారం విడుదల చేస్తున్నట్లు నీటి పారుదలశాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం బ్యారేజి వద్ద 12.0 అడుగుల నీటిమట్టం ఉండగా దిగువకు 60,150 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ ఛానల్‌కు 266 క్యూసెక్కుల నీరు, రేపల్లె కాల్వకు 1122 క్యూసెక్కులు, తూర్పు కాల్వకు 119 క్యూసెక్కులు, పశ్చిమ కాల్వకు 78 క్యూసెక్కులు, నిజాంపట్నం కాల్వకు 278 క్యూసెక్కులు, కొమ్మమూరు కాల్వకు 2720 క్యూసెక్కులనీరు, విడుదల చేస్తున్నారు.

దుగ్గిరాల యార్డులో పసుపు ధరలు

దుగ్గిరాల యార్డులో శుక్రవారం జరిగిన వేలంలో 1310 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.11,900, గరిష్ఠధర రూ.13,081, మోడల్‌ధర రూ.12,100 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.11,800, గరిష్ఠధర రూ.13,080, మోడల్‌ధర రూ.12,100 పలికాయి.

17 నుంచి ఆధార్ క్యాంపులు

ప్రత్తిపాడు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 17వ తేదీ నుంచి 26వ తేదీ వరకు మండలపరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కే శివపార్వతి తెలిపారు. 17 నుండి 20వ తేదీ వరకు గొట్టిపాడు జడ్పీ పాఠశాలలో, 21 నుంచి 24వ తేదీ వరకు యనమదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 25, 26 తేదీల్లో వంగిపురం జడ్పీ పాఠశాలలో ఈ క్యాంపులు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వీధి దీపాల సమస్యను పరిష్కరించాలి : సీపీఐ

మంగళగిరి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): చినకాకాని గ్రామంలో నెలకొన్న వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ నేతలు శుక్రవారం సచివాలయ కార్యదర్శి ప్రతిమకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని యార్లగడ్డ సుబ్బారావు కాలనీ, సత్రం రోడ్డుతోపాటు హైవే పరిసర ప్రాంతాల్లో గత కొంతకాలంగా దీపాలు వెలుగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి కఠారి జేసుదాసు, ఇంటూరి గోపిరాజు, పడవల సత్యనారాయణ, జూట్రు శంకరరావు, పొదిలి మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్లతో సేద్యం సులభతరం

గుంటూరు(తూర్పు), నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): సేద్యాన్ని సులభతరం చేసేందుకే ప్రభుత్వం డ్రోన్లను అందుబాటులోకి తీసుకు వచ్చిందని వ్యవసాయ వనరుల కేంద్ర జిల్లా జేడీఏ జి.వెంకటేశ్వరరావు, ఏడీఎస్ మోహనరావు, ఏరువాక కేంద్ర కో-ఆర్డినేటర్ మనోజ్ అన్నారు. రూరల్ మండలం, వెంగళాయపాలెంలో శుక్రవారం పత్తి పంటలో గులాబీ రంగు పురుగు నియంత్రణ, డ్రోన్లతో పురుగు మందు పిచికారిపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాయితీతో డ్రోన్లను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఏవో బుల్లా కిషోర్, పంచాయతీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీలు

ఫిరంగిపురం, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): ఫిరంగిపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనా వేదిక ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు ఈనెల 21వ తేదీన జరపనున్నామని ఆలోచనా వేదిక కార్యవర్గ సభ్యులు పీ బాబూరావు, పీ ప్రసాదులు తెలిపారు. భారత రాజ్యాంగ ఆవశ్యకత.. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సంఘం పాత్ర గురించి 8, 9, 10 తరగతులకు పదిరకాల బహుమతులు ఇవ్వనున్నామని, అలాగే కళాశాల విద్యార్థులకు ఐదు రకాల బహుమతులను, జ్ఞాపికలను ఇవ్వనున్నట్టు వారు తెలిపారు.

నోట్ పుస్తకాల పంపిణీ

ప్రత్తిపాడు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని చినకోండ్రుపాడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన గడ్డిపాటి పద్మజారాణి నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం లావు సాంబశివరావు, అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మీ ప్రియ, పోతురాజు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానదిలో గుర్తు తెలియని మృతదేహం

తాడేపల్లి టౌన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణ పరిధిలోని మహానాడు ఏరియా కృష్ణానదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని తాడేపల్లి పోలీసులు కనుగొన్నారు. ఎస్‌ఐ ఖాజావలి కథనం ప్రకారం... మృతునికి సుమారు 30-35 సంవత్సరాలు ఉంటాయని, ఒంటిపై గోధుమరంగు ప్యాంట్, ఆరెంజ్ రంగు చొక్కా, రెండు చెవులకు బంగారు తీగపోగులు ఉన్నాయని, ఎడమ కాలికి బొటనవేలు లేదని గుర్తులు తెలిపారు. ఎవరైనా మృతదేహాన్ని గుర్తిస్తే తాడేపల్లి పోలీసు స్టేషన్ ఫోన్ నెం.86888 31364 నెంబరులో సంప్రదించాలని ఎస్‌ఐ ఖాజావలి కోరారు.

ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

తుళ్లూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కులం పేరుతో దూషించాడని పెదపరిమి గ్రామానికి చెందిన తోకల హనుమంతరావు తుళ్లూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసుల వివరాల ప్రకారం ఫిర్యాదు గ్రామంలో పొలం కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన మల్లేశ్వరావు అనే వ్యక్తి ఈ నెల 9న తమకు చెందిన పొలం కౌలుకు ఎందుకు సాగు చేస్తున్నావంటూ కులం పేరుతో దూషించాడని హనుమంతరావు గురువారం ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ క్రాంతి కిరణ్ తెలిపారు.

రాజధానిలో సమస్యల పరిష్కారానికి చర్యలు

- ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్
- రూ.85 లక్షలతో రోడ్డు నిర్మాణం



రైతులు నాయకులు అందజేసిన వినతిపత్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్

తుళ్లూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తుళ్లూరు నుంచి తాడికొండ అడ్డరోడ్డు వరకు రూ.85 లక్షలతో తారు రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టు ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం గుంటూరు ఎస్‌వీఎన్ కాలనీలోని కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజధాని రైతులు సమస్యల అర్జీని ఎమ్మెల్యేకి అందజేశారు. ఇందులో తుళ్లూరు తాడికొండ రోడ్డు కూడా ఉండటంతో ఎమ్మెల్యే స్పందించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వేసిన ఈ రోడ్డు వర్షాకాలం రోడ్డు దెబ్బతిందన్నారు. మరలా నిర్మాణం చేయటానికి నిధులు కేటాయించినట్టు తెలిపారు. అయితే రాజధాని నిర్మాణ పనుల నిమిత్తం భారీ వాహనాల రాకపోకలు జరుగుతున్నాయని రోడ్డు వేసినా కొద్ది రోజులకే ధ్వంసం అవుతుందన్నారు. ఈసారి ఎప్పటికప్పుడు రోడ్డు నిర్వహణ బాధ్యతలు గుత్తేదారు తీసుకునే విధంగా రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టు చెప్పారు. మెట్ట జరీబు భూముల గణన సరిగా జరగలేదని దాని వల్ల రైతులు కొంత మంది తీవ్రంగా నష్టపోయారని. సరిచేయాలని అర్జీలో రైతులు పేర్కొన్నారు. పరిశీలన చేస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. గ్రామకంఠాలు సరిగా తేల్చలేదని మరొకసారి పరిశీలించాలని కోరారు. సీఆర్డీఏ కమిషనర్‌తో ఈ విషయం చర్చించానని త్వరలోనే సమస్యకు చెక్‌పెడతారని ఎమ్మెల్యే రైతులతో అన్నారు. రాజధాని ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాల పెంపు, రిటర్నబుల్ ప్లాట్ల అభివృద్ధి తదితర న్యాయపరమైన అంశాలు, ఎన్‌ఎస్పీ నిర్వాసితుల సమస్య పరిష్కారం గురించి వినతిపత్రంలో పేర్కొన్నారు. ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కారం చేస్తున్నామని ఎమ్మెల్యే రైతులతో అన్నారు. రాజధాని బిల్లు కేసులు, ఆర్-5 జోన్, కేసులకు ముగింపు పలకాలని, ల్యాండు అక్విజేషన్ చేయాల్సిన భూమిలో రైతులు ప్లాట్లు వచ్చాయని ఇటువంటి సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకి విన్నవించారు. అన్నీ సమసిపోతాయని ఎమ్మెల్యే హామీ నిచ్చారు. రాష్ట్ర ఏకైక రాజధాని అమరావతి అని పార్లమెంటు ఆమోదం తెలిపి చట్టం చేసే విధంగా ప్రభుత్వం స్పందించాలని రైతులు కోరారు. ఎమ్మెల్యేకు అర్జీ అందజేసిన వారిలో రైతు నాయకులు పుట్టి రామచంద్రరావు, ధనేకుల సుబ్బారావు, కాటా అప్పారావు, భరత్, మహిళా జేఏసీ సభ్యులు అరుంధతి, గోవిందమ్మ తదితరులున్నారు.

మన అలవాట్లతో మధుమేహాన్ని జయించవచ్చు

- డాక్టర్ మేరి యునిస్



దుగ్గిరాల -ర్యాలీలో పాల్గొన్న పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు

ప్రత్తిపాడు, నవంబరు 12 (ఆంధ్రజ్యోతి): మన అవాట్లతోనే మధుమేహాన్ని జయించవచ్చునని గొట్టిపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ మేరి యునిస్ అన్నారు. ప్రపంచ మధుమేహ దినోత్సవంను పురస్కరించుకుని మండల పరిధిలోని నడింపాలెంలో ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలలో ఆహార అలవాట్లలో చాలా మార్పులు వచ్చాయన్నారు. సాధ్యమైనంత వరకు ఫాస్ట్‌ఫుడ్‌ను తగ్గించాలన్నారు. ఈ సందర్భంగా మన ఆరోగ్యం మన బాధ్యత. ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబిద్దాం అనారోగ్యానికి దూరంగా ఉందాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ నిర్మల, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

మధుమేహ నియంత్రణపై ర్యాలీ

దుగ్గిరాల: పొగాకు, మద్యం, ఊబకాయాన్ని నివారించడం ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చునని దుగ్గిరాల ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్ర వైద్యుడు డాక్టర్ అబ్దుల్ రహ్మాన్ పేర్కొన్నారు. మధుమేహంపై అవగాహన ర్యాలీని స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ ఇజాజ్, పీహెచ్‌సీ డాక్టర్ ఎండీ అజీజ్ అబ్దుల్ రహ్మాన్, సీహెచ్‌వో సునీత, ఎల్‌డీసీ ఉమాదద్ ఆలీ ఖాన్, విజయ్, శ్రీనివాస్, శాంతి, శ్రీలక్ష్మి ఆశా కార్యకర్తలు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

బిహార్ విజయంతో బీజేపీ శ్రేణుల సంబరాలు



బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ ఘనవిజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తున్న నేతలు

మంగళగిరి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ విజయం సాధించడంపై మంగళగిరిలో బీజేపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. మంగళగిరి బీజేపీ కార్యాలయం వద్ద, కుప్పురావు కాలనీలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు, చేనేత విభాగం రాష్ట్ర కన్వీనర్ జగ్గారపు శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి పంచుమర్తి ప్రసాద్, నేతలు మునగపాటి వెంకటేశ్వరరావు, తమ్మిశెట్టి కమలాకర్, కోవెలకారు రాకేష్, అందె శివశంకరరావు తదితరులు పాల్గొన్నారు.

వడ్డేశ్వరం హైస్కూల్లో బాలల దినోత్సవం

తాడేపల్లి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): వడ్డేశ్వరంలోని జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీల అనంతరం బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వడ్డేశ్వరం గ్రామ మాజీ సర్పంచ్ షేక్ చిన్న రంగా షరీఫ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కాకుమాను జోజప్ప, ఉపాధ్యాయులు మెల్లెంపూడి రవి, నూతక్కి రవి, సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అనంతవరం పాఠశాలలో..

తుళ్లూరు: మండలంలో ఘనంగా బాలల దినోత్సవం శుక్రవారం జరిగింది. అనంతవరం జిల్లా పరిషత్ పాఠశాలలో గుడ్ షెపర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతవరం వడ్డమాను, నెక్కల్లు గ్రామాలో గుడ్ షెపర్డ్ సిస్టర్స్ నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ బాలల దినోత్సవ గోడప్రతిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఆదినారాయణ, ఉపాధ్యాయులు, గుడ్ షెపర్డ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

- పెదనందిపాడు: మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి, విజేతలకు ఎంఈవో రమేష్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



జ్యోతిప్రజ్వలన చేసి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభిస్తున్న కేఎల్‌యూ రిజిస్ట్రార్ సుబ్బారావు



నూతక్కి గ్రంథాలయంలో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

తాడేపల్లి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కెఎల్ యూనివర్సిటీలో శుక్రవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను కేఎల్‌యూ రిజిస్ట్రార్ కే.సుబ్బారావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు సృజనాత్మకత, ఆలోచనా శక్తిని పెంపొందించే విద్యా కేంద్రాలు అన్నారు. జీవితాంతం విద్యను ప్రోత్సహిస్తాయన్నారు. కేఎల్‌యూ సెంట్రల్ లైబ్రరిని ఆసియలోనే అత్యుత్తమ లైబ్రరీలలో ఒకటిగా అభివర్ణించారు. ఈ సందర్భంగా క్విజ్ వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డైరెక్టర్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్, కేఎల్ కేంద్ర గ్రంథాలయ ఇన్‌చార్జి దనలక్ష్మి, ప్రొఫెసర్ ఇన్‌చార్జి బి.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

- తాడేపల్లి టౌన్ : తాడేపల్లి శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఉపాధ్యాయులు గన్ని శ్రీనివాస విశ్వనాథ్ ఆర్ శ్రీలత, టి.జయశారద విచ్చేశారు.
- మంగళగిరి సిటీ: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం మంగళగిరిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రంథాలయ వారోత్సవాలతోపాటు బాలల దినోత్సవం నిర్వహించారు. మంగళగిరి శాఖా గ్రంథాలయంలో లెక్చరర్ ఎన్.ఆనందరావు జవహర్‌లాల్ నెహ్రూ, అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి గ్రంథాలయాధికారి ఎస్.ఆరోగ్యం, సచివాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు. నూతక్కి శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు.
- ప్రత్తిపాడు: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఉపసర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, వార్డు సభ్యులు కాకాని సురేష్, డబ్బూరి వెంకటేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులకు వారం రోజులు పాటు వివిధ రకాల పోటీలు నిర్వహించనున్నట్లు లైబ్రరియన్ అరుణ తెలిపారు.
- పెదనందిపాడు: ప్రజలు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ గ్రామ అధ్యక్షుడు రావి శివరామకృష్ణయ్య అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త ముద్దన రాఘవయ్య, గ్రంథాలయ అధికారి డి.శివనాగేశ్వరరావు, వెలినేని శివయ్య తదితరులు పాల్గొన్నారు.
- తాడికొండ : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని సర్పంచ్ తోకల సరోజిని పేర్కొన్నారు. తాడికొండలోని శాఖ గ్రంథాలయాలు, మహిళ, బాలల గ్రంథాలయాల్లో ప్రారంభించారు. కార్యక్రమంలో త్రిపురనేని మల్లేశ్వరరావు, చింతల భాస్కరరావు, నారంశెట్టి సుబ్బారావు, షేక్ హుస్సేన్, శాఖగ్రంథాలయ అధికారి కే.చిన్నపురెడ్డి పాల్గొన్నారు.
- ఫిరంగిపురం: స్థానిక శాఖ గ్రంథాలయంలో వారోత్స వాలు ప్రారంభించినట్టు గ్రంథాలయ సిబ్బంది తెలిపారు. ఎంఈవోలు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి వారోత్సవాలను ప్రారంభించారు.

వ్యక్తిగత శుభ్రతతో ఆరోగ్యం

తాడికొండ(లాం), నవంబరు 14(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే అరోగ్యంగా ఉంటారని ఎన్‌ఎస్‌ఎస్ సమన్వకర్త జీ.నాగరాజు తెలిపారు. లాం చలపతి ఫార్మసీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో లాంలో ఇంటింటికి తిరిగి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పోషకాహారాన్ని తీసుకోవటం వల్ల ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చునని తెలిపారు. వ్యాధులు రాకుండా చేతులు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల బృందం స్కిట్లు, నృత్యాలు, చిన్న నాటికల ద్వారా విద్యార్థులకు సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ సిబ్బంది రవి కేతిపల్లి, కే.జాహవి కుట్టి, సాయికీర్తన తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు

- కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ మంగాదేవి



సదస్సులో మాట్లాడుతున్న కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ మంగాదేవి

ప్రత్తిపాడు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పంటల్లో యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా మాత్రమే అధిక దిగుబడులు సాధించ గలరని కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ మంగాదేవి తెలిపారు. మండల పరిధిలోని తుమ్మలపాలెంలో ఆత్మ వారి సౌజన్యంతో వివిధ పంటల్లో యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె హై డెన్సిటీ ప్లానింగ్ సిస్టం గురించి రైతులకు వివరించారు. మొక్కకు వచ్చే దిగుబడికి బదులుగా ఎకరాకు వచ్చే దిగుబడిని పెంచడం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ జేడీఏ వెంకటేశ్వర్లు, గుంటూరు ఏడీఏ మోహనరావు, ప్రత్తిపాడు ఏవో సుగుణ బేగం తదితరులు పాల్గొన్నారు.

బాలల స్నేహ సమాజం నిర్మించాలి



బాలల హక్కుల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో సమతావాణి

తాడికొండ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): బాలల స్నేహ సమాజం నిర్మించడం మనఅందరి బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీవో కే.సమతావాణి పేర్కొన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా చైల్డ్‌రైట్స్ అడ్వకసీ ఆధ్వర్యంలో బాలల హక్కుల వాల్ పోస్టర్‌ను మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బాలల హక్కులు, విద్య, సంక్షేమం గురించి అవగాహన పెంచడానికి బాలల హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ చంద్రశేఖరరావు, ఏపీఎం కే.సాంబశివరావు, సిబ్బంది లక్ష్మీప్రసన్న, త్రివేణి, హిందూమతి, వెలుగు ప్రాజెక్ట్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్స్ నాగేశ్వరరావు, జగ్జీవన్‌రామ్, విజయ భారతి, జయశ్రీ, అజీమ్ ప్రేమజీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

- ఎంపీడీవో స్వామిరెడ్డి



రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో స్వామిరెడ్డి

పెదనందిపాడు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): సచివాలయ సిబ్బంది విధి నిర్వాహణలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో స్వామిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నాగులపాడు, పెదనందిపాడు గ్రామ సచివాలయాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలు అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలని తెలిపారు. సర్వేలకు వెళ్తే సచివాలయాల్లో ఒక్కరైనా అందుబాటులో ఉండాలన్నారు.

టీడీపీ మండల సాంస్కృతిక విభాగ అధ్యక్షుడిగా పోపూరి



నాగేశ్వరరావు

పెదనందిపాడు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వరగాని గ్రామానికి చెందిన లావు నాగేశ్వరరావు, కల్లూరి వెంకటేశ్వర్లు కళాపరిషత్ అధ్యక్షులు అయిన పోపూరి నాగేశ్వరరావు మండల తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా నియమితులైనట్లు నియోజకవర్గ కార్యాలయం నుండి శుక్రవారం ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా పోపూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో సాంస్కృతిక విభాగాన్ని మరింత బలోపేతం చేసేందుకు, కళాకారుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే రామాంజనేయులు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సాఫ్ట్ టెన్నిస్ రాష్ట్ర జట్టులో సత్యసాయి విద్యార్థి



సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో గెలిచిన విద్యార్థులను అభినందిస్తున్న సత్యసాయి స్కూల్ రాయపాటి సాయి మోహన్‌కృష్ణ

తాడికొండ, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): సాఫ్ట్ టెన్నిస్ రాష్ట్ర జట్టులో శ్రీసత్యసాయి హైస్కూల్ విద్యార్థి అండర్ - 19 క్యాటగిరిలో షేక్ ఫయాజ్ అహ్మద్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ రాయపాటి మోహన్‌సాయికృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా సత్యసాయి పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ సాయికృష్ణ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో ఈనెల 11, 12 తేదీల్లో రాష్ట్రస్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు గుంటూరు జిల్లా జట్టులో అండర్-14, అండర్-17, అండర్-19 బాల, బాలికల జట్ల తరఫున విద్యార్థులు ప్రాతినిధ్యం వహించి మొదటి స్థానం సాధించినట్లు తెలిపారు. అండర్-14లో షేక్ ఫజల్, అండర్-19లో షేక్ ఫయాజ్ అహ్మద్‌లు రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించారని తెలిపారు. డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో మధ్యప్రదేశ్‌లో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర జట్టులో చోటు దక్కించుకున్న విద్యార్థులను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరి గోపిచంద్, హెచ్‌ఎం రమణయ్య, పీడీ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

కేఆర్‌కొండూరు తోటలో కార్తీక సమారాధనలు



కార్తీక వనసమారాధనలో పాల్గొన్న జడ్పీచైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, ఎంపీపీ జబీన్, కేసంనేని శ్రీఅనిత తదితరులు

దుగ్గిరాల, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): సంప్రదాయాలను పరస్పరం గౌరవిస్తూ, కార్తీక వనసమారాధాన సమైక్యంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని జడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా అన్నారు. కేఆర్ కొండూరులోని శ్రీమహంకాళీ అమ్మవారి ఆలయ పరిసరాల్లోని ఎస్‌ఎం గార్డెన్స్‌లో కార్తీకసమారాధనలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు శుక్రవారం ఆహ్లాదంగా జరుపుకున్నారు. క్రిస్టినా మాట్లాడుతూ పనివత్తిడి, కష్టాలు మరిచి, ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకోవడం హర్షణీయమన్నారు. టీడీపీ మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత మాట్లాడుతూ ఎంపీపీ జబీన్, సాదిక్ దంపతుల ఆధ్వర్యంలో కార్తీక సమారాధన ఆత్మీయంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. గుంటూరు పార్లమెంటు టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, వైస్‌ఎంపీపీ సాయి చైతన్య, ఆకుల జయసత్య, డీసీ చైర్మన్ గోర్నేని అనిల్, తాళ్ళ అశోక్, యేళ్ల జయలక్ష్మి, తోటకూర సీతారామయ్య, యార్డు మాజీచైర్మన్‌లు, డీపీవో సాయికుమార్, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ సునీత తదితరులు పాల్గొన్నారు.

ధరల పెరుగుదలతో పేదలపై ఆర్థిక భారం

మంగళగిరి సిటీ, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఇంధన, నిత్యావసర ధరల పెరుగుదలతో పేద, సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య అన్నారు. మంగళగిరి మండలం చినకాకాని గ్రామ సీపీఐ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల పేరిట ప్రజలపై అదనపు చార్జీలు మోపే కుట్ర జరుగుతుందని, ఇంధన ధరల పెరుగుదలతో రైతు, కార్మిక, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సీపీఐ డిసెంబరు 26వ తేదీ నాటికి శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు, నేతలు ఇంటూరి గోపీరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీఆర్డీఏ బాధ్యతా రాహిత్యం తగదు : ముప్పాళ్ల

తుళ్లూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): రాజధాని రైతుల సమస్యల పరిష్కారంలో సీఆర్డీఏ వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉందని సీపీఐ రాష్ట్ర నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. సీపీఐ శత జయంత్యుత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో భారీ ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేసే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తుళ్లూరులో కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముప్పాళ్ల మాట్లాడారు. రాజధానిలో ల్యాండ్ పూలింగ్ ఇవ్వని భూముల్లో వచ్చిన ప్లాట్లను, సరిజేయాలని రైతులు మొత్తుకుంటున్నా, మంత్రులు, అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోతుందని మండిపడ్డారు. బోరుపాలెం, అబ్బరాజుపాలెం, రాయపూడిలో నిమ్మ, అరటి తదితర పంటలకు జరీబు ప్యాకేజి ఇచ్చి అర్ధాంతరంగా నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఆర్డీఏ అధికారుల నిర్లక్ష్యంపై ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేశ్ ఎందుకు మాట్లాడరని నిలదీశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా నాయకులు , నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

బీపీఎస్‌కు దరఖాస్తు చేసుకోండి: కమిషనర్

తెనాలి అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు శుక్రవారం కోరారు. బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం ఉత్తర్వులు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. 1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31లోపు నిర్మించిన భవనాలకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయన్నారు. ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణ కోసం ముందుగా దరఖాస్తుతో పాటు రూ.10వేలు చెల్లించాలని, దరఖాస్తులు చేసుకునేందుకు 2026 మార్చి 11వరకు గడువు ఉందని, ఆ తరువాత దరఖాస్తు చేయని భవనాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

తెనాలి అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రూరల్ మండలం కొలకలూరు హైస్కూల్‌లో ఫినిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. విజయవాడ సంధ్య కంటి ఆసుపత్రి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. చుక్కపల్లి రాకేష్, సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

తెనాలి అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): స్థానిక శివాజీచౌక్‌లో శుక్రవారం భక్తులకు అన్నదానం చేశారు. కాళీమాత ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మడి రమేష్, యర్రా శ్రీనివాసరావు, సీతారామయ్య, నక్కా గిరీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు హనుమాన్‌చాలీసా పారాయణ

తెనాలి అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం పురస్కరించుకుని శనివారం హనుమాన్‌చాలీసా పారాయణ, విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహిస్తున్నామని విఙనస శ్రీనివాస ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆర్.వి.కిరణ్‌కుమార్ తెలిపారు. బాలాజీరావుపేటలోని ప్రియ థియేటర్ వద్ద నిర్వహించే కార్యక్రమంలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రేపు కొలకలూరులో ధ్యానంపై శిక్షణ

తెనాలి అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రూరల్ మండలం కొలకలూరులో ఆదివారం హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ రామచంద్ర మిషన్ వార్షికోత్సవాలు నిర్వహించనున్నారు. 1200మంది యోగ సాధకులతో యోగ ధ్యానం, సత్సంగ కార్యక్రమాలు జరుగుతాయని కో-ఆర్డినేటర్ గోపాలకృష్ణ తెలిపారు.

రబీలో ఆరుతడి పంటలు వేయాలి

● ఎస్ఈ వెంకటరత్నం

తెనాలి, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కృష్ణా డెల్టా పరిధిలో రైతులు రబీ సీజన్‌లో ఆరుతడి పంటలు సాగు చేయాలని ఇరిగేషన్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటరత్నం తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్ పంటకు సమృద్ధిగా 222 టీఎంసీల నీటిని సరఫరా చేశామని చెప్పారు. 228 టీఎంసీల నీరు లభ్యత ఉండాల్సి ఉండగా 158 టీఎంసీల నీటి లభ్యత మాత్రమే ఉన్నందున సమర్థ నీటి వినియోగం అమలు చేయాల్సి ఉందన్నారు.

రజక పార్కులో రక్తపరీక్షలు

తెనాలి అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): వరల్డ్ డయాబెటిక్ దినోత్సవం పురస్కరించుకుని రజక పార్కులో శుక్రవారం రక్త పరీక్షలు నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో షుగర్ పరీక్షలు చేశారు. క్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకటపూర్ణచంద్, కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, రాజేంద్రప్రసాద్, కిరణ్, ఎండో లైఫ్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న వైసీపీ సంతకాల సేకరణ

తెనాలి అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా వైసీపీ చేపట్టిన సంతకాల సేకరణ కొనసాగుతోంది. శుక్రవారం శివాజీ చౌక్‌లోని జామియా మసీదు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, పార్టీ నాయకులు రహిమా, సుభాని, దుబాయ్‌బాబు, కాజా, సయ్యద్‌గౌస్, చాంద్‌బాషా, సయ్యద్‌ఖలీల్, కౌన్సిలర్ నూర్‌ఇస్మాయిల్, సర్పంచ్ బాషా పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు సాయం

తెనాలి అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): తుఫాన్ కారణంగా నష్టపోయిన ఐదుగురు రైతులకు విశ్రాంత ఉపాధ్యాయుడు యండ్రపాటి చింపయ్య రూ.5వేలు సాయం అందజేశారు. పెన్షనర్స్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ములకా శివసాంబిరెడ్డి, పెన్షనర్ల సంఘ అధ్యక్షుడు రామకృష్ణమూర్తి, కార్యదర్శి సూర్యప్రకాశరావు పాల్గొన్నారు.

గ్రామ దేవతకు కార్తీక జలాభిషేకాలు

పొన్నూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలోని గ్రామ దేవత మాలెమ్మ దేవతకు శుక్రవారం కార్తీక జలాభిషేకాలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఆలయంలో కార్తీక దీపోత్సవం కర్పూర జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాపు విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి: చందు

పొన్నూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కాపు సేవా సమితి అందజేసే ఉపకార వేతనాలకు అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని నిర్వాహకులు చందు వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక సాయి దివ్య ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పదో తరగతి ఆపై విద్యార్హత కలిగిన విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికచేసిన విద్యార్థులకు తులసి సంస్థల అధినేత తులసి రామచంద్ర ప్రభు ఉపకార వేత్తనాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఇతర వివరాల కోసం చింతల నాగ శ్రీనివాసరావు 6305986905, కొండపల్లి భావనారాయణ 9949989918, వడాలశెట్టి నాగమల్లేశ్వరరావు 9849364610, వల్లంశెట్టి శ్రీధర్ 9949935136ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

కూటమి ప్రభుత్వ హయాంలో ప్రగతి దిశగా పొన్నూరు

ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ హయాంలో పొన్నూరు పట్టణం ప్రగతి దిశగా పయనిస్తోందని ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. పొన్నూరు పట్టణంలో 15వ ఆర్థికసంఘం నిధులతో రూ.42.48లక్షల వ్యయంతో నిర్మించిన అభివృద్ధి పనులను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. పట్టణంలోని నాలుగో వార్డులో జెండాచెట్టు వద్ద 16.50 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభించారు. డఫ్‌పేటలో రూ.12.28 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, 30వ వార్డు తెలగపాలెం రామమందిరం వద్ద రూ.13.70 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పథకాల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం ఓవైపు సమర్థవంతంగా అమలు చేస్తూనే మరోవైపు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి రూపంలో అందిస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త వడ్రాణం మార్కండేయబాబు, కూటమి పార్టీల నాయకులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి అల్పాహారం స్వీకరిస్తున్న పేదలను ఆహార నాణ్యత గురించి ఆరా తీసారు. పలు వార్డుల్లో పాదయాత్ర చేస్తూ స్థానికులను కలుసుకొని ఎమ్మెల్యే నరేంద్రకుమార్ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



శిలాఫలకంను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్, తదితరులు



అన్న క్యాంటీన్లో ఆహార నాణ్యత గురించి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాలు సాధించాలి

● బాలల దినోత్సవ సభలో సినీనటుడు నారాయణమూర్తి



నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సినీనటుడు నారాయణమూర్తి

తెనాలి అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో అనుకున్న లక్ష్యాలు సాధించాలని సినీ నటుడు ఆర్.నారాయణమూర్తి తెలిపారు. పట్టణంతో పాటు రూరల్ మండల గ్రామాల్లో శుక్రవారం బాలల దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రూరల్ మండలం కొలకలూరు హైస్కూల్‌లో ఊరి వెంకటేశ్వరరావు మోమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నారాయణమూర్తి పాల్గొని మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి పౌరులని, సమాజానికి దిశా నిర్దేశం చేయాల్సిన వారన్నారు. వారంతా ఈ గురుతర బాధ్యతను నిర్వర్తించాలంటే క్రమశిక్షణ ముఖ్యమన్నారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. హెచ్‌ఎం ఆకెళ్ల నాగేశ్వరరావు, కావూరి చంద్రమోహన్, శివప్రసాద్, వరప్రసాదరావు, జిలాని, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కొత్తపేటలోని మహిళా బాలల గ్రంథాలయంలో సబ్ కలెక్టర్ సంజన సింహా బాలల దినోత్సవంలో పాల్గొన్నారు. డాక్టర్ వేముల ప్రియాంక, లైబ్రేరియన్ సుజాత, సాయిలక్ష్మరాజు, బాలచంద్రమౌళి, శ్రీదేవి పాల్గొన్నారు. బుర్రిపాలెం రోడ్డులోని వివేకానంద సెంట్రల్ స్కూల్‌లో జరిగిన బాలల దినోత్సవంలో తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణను ఘనంగా సన్మానించారు. డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కె.రామరాజు, వెంకటరత్నం, సీఈవో వెంకట్రావ్, ప్రిన్సిపాల్ శంకర్ ప్రసంగించారు. పుస్తక ప్రదర్శన తహసీల్దార్ ప్రారంభించారు. మారీసుపేట కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానిగా దేశానికి నెహ్రూ అందించిన సేవలను నియోజకవర్గ కాంగ్రెస్ కన్వీనర్ డాక్టర్ చందు సాంబశివుడు వివరించారు. పార్టీ నాయకులు పొన్నూరు శశి, గుర్రపు ద్వారకా శ్రీనివాస్, శంకరరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. పెదరావూరు గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ కె.రమాదేవి, లైబ్రేరియన్ అంజని, ప్రధానోపాధ్యాయులు సరళ, గౌస్, కృష్ణ, నరేంద్ర పాల్గొన్నారు. నెహ్రూ రోడ్డులోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు ప్రారంభించారు. కుమార్ పంప్స్ ఎండీ కొత్త సుబ్రహ్మణ్యం, రికార్డు అసిస్టెంట్ లావణ్య సుధ, పావులూరి శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, అయినాల మల్లేశ్వరరావు, మొవ్వా సుబ్బారావు పాల్గొన్నారు. మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ప్రిన్సిపాల్ జేమ్స్ మోర్లే బాలల దినోత్సవ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. హరితా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో విద్యార్థులకు ఆటల పోటీలు జరిపారు. విజేతలకు వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఐపీసీ ఆఫీసర్ ప్రసాద్ బహుమతులు అందజేశారు. ఇస్కాన్ క్లబ్ మాజీ అధ్యక్షురాలు పద్మజాకుమారి, అధ్యక్షురాలు సత్యవతి, సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నందివెలుగు గ్రంథాలయంలో వారోత్సవాలను ఎంపీడీవో అత్తోట దీప్తి ప్రారంభించారు. ఈవో హేమకుమారి, ఉపాధ్యాయులు భార్గవ రామదుర్గాప్రసాద్, రికార్డు అసిస్టెంట్ బొల్లు మాధవి పాల్గొన్నారు. మారీసుపేట ఎన్‌సీఆర్ఎన్ఎం హైస్కూల్‌లో బాలికలు గిరిజన నృత్యాలు ప్రదర్శించారు. బాలల దినోత్సవ వేడుకలను హెచ్ఎం శివకుమారి ప్రారంభించారు. బెల్లంకొండ వెంకట్, శ్రీనివాసరావు, మాధవి, సంధ్యారాణి పాల్గొన్నారు. హెచ్ఎం శివకుమారి 15వేల నగదును విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమ కాస్ట్యూమ్స్‌కు అందజేశారు. పెదరావూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు, ఈదర పూర్ణచంద్, సరోజ్‌బాబు, రాజేంద్రప్రసాద్, అర్జున్, విద్యాసాగర్ పాల్గొన్నారు.



హరిత స్కూల్‌లో బహుమతులు అందజేస్తున్న వాసవీ క్లబ్ ప్రతినిధులు

● కొల్లిపర: మండలంలోని పలు గ్రామాల్లో 58వ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రజాప్రతినిధులు అధికారులు, గ్రామపెద్దలు జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రం కొల్లిపర శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తూములూరు, వల్లభాపురం, మున్నంగి శాఖా గ్రంథాలయాల్లో లైబ్రేరియన్లు నాగ సాంబశివనాయక్, జ్యోతి, సత్యమ్మ ఆధ్వర్యంలో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమాల్లో దుగ్గిరాల మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ వంగా సాంబిరెడ్డి, ఎంఈవో ఝాన్సీలత, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

● చేబ్రోలు: చేబ్రోలు శాఖ గ్రంథాలయంలో శుక్రవారం జరిగిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను ఎస్ఎన్‌జీ కాలేజ్ లైబ్రేరియన్ టి.శ్రీనివాసరావు ప్రారంభించారు. తరువాత చీలిపాలెం ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు డాక్టర్ ఎ.భద్రావతి దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యత, పుస్తకాల మౌలిక విలువలను వివరించారు.

● చేబ్రోలు: సూర్యదేవర నరసయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల లాంగ్వేజ్ రూంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సుచరిత అధ్యక్షత వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నెహ్రూ సేవలను, పిల్లలపై ఆయన ప్రేమను లెక్చరర్లు లక్ష్మణరావు, బాబురావు విద్యార్థులకు వివరించారు. ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ తరపున శరణం సీతారామయ్య, పోలం ప్రసాద్‌రెడ్డి, ఇంటూరు శివరామకృష్ణ పాల్గొని ఉత్తమ విద్యార్థి, విద్యార్థులకు రూ.2500 చొప్పున మొత్తం 5000 రూపాయల నగదు బహుమతులు అందజేశారు.

● పెదకాకాని: పెదకాకాని మెయిన్ సెంటర్‌లో నెహ్రూ విగ్రహానికి వీసీసీ కార్యదర్శి గడ్డం పాల్ శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు జొన్నల వెంకటరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇల్లా కిషోర్, సామాజిక కార్యకర్త జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ లైబ్రరీలో నూతన విద్యార్థులకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సు శుక్రవారం ముగిసినట్లు లైబ్రేరియన్ వెంకటరావు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా రిసోర్స్‌పర్సన్ ఆంధ్రా లయోలా కాలేజీ, విజయవాడ నుంచి డాక్టర్ జీపీ ప్రసాదరావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు లైబ్రరీలో ఉన్న అద్భుత పుస్తకాలను ఎలా ఉపయోగించుకోవాలో తెలిపారు. న్యూస్ పేపర్లలో వచ్చే ప్రచురణలు విద్యార్థుల పోటీ పరీక్షలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. లైబ్రరీలో వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను ఉపయోగించుకొని జీవితంలో ఎదగలన్నారు. లైబ్రరీలో 1,58,000 వివిధ విభాగాలకు చెందిన పుస్తకాలు ఉన్నాయన్నారు.

● చేబ్రోలు:చేబ్రోలు మండలం నారాకోడూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలలదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలర్పించి నివాళులు అర్పించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా పాఠశా విద్యా కమిటీ ఛైర్మన్ వెలగ గోపీనాథ్, కమిటీ సభ్యుడు పి.భాస్కరరావు, 2001 పూర్వ విద్యార్థులు శ్రీకృష్ణ, కాంత్, ఆవుల జగన్మోహన్, కత్తుల వెంకటేష్ హాజరయ్యారు. సమావేశంలో హెచ్ఎం ఎం.ఏడుకొండలు, సామాజిక శాస్త్ర ఉపాధ్యాయురాలు ఎస్.పిచ్చమ్మ పలు విషయాలను వివరించారు. రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సహకారంతో బహుమతులు అందజేశారు. చెకుముకి సైన్స్ క్విజ్, కౌశల్ పరీక్షలో మండల, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఛైర్మన్ వెలగ గోపినాథ్ బహుమతులు ప్రదానం చేశారు.



మాంటిస్సోరిలో సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్ జేమ్స్ మోర్లే

సహకార రంగంలో ముందున్న రాష్ట్రం

సహకార భారతి రాష్ట్ర అధ్యక్షుడు యడ్లపాటి రఘునాథబాబు

తెనాలి అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): సహకార రంగంలో ఆంధ్రప్రదేశ్ ముందుందని సహకార భారతి రాష్ట్ర అధ్యక్షుడు యడ్లపాటి రఘునాథబాబు చెప్పారు. స్థానిక కొత్తపేటలోని కాకతీయ కో-ఆపరేటివ్ బ్యాంకులో 72వ సహకార వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సహకార వ్యవస్థలో 58 రంగాలు ఉన్నాయని, కో-ఆపరేటివ్ సొసైటీలకు కూడా అర్బన్ బ్యాంకులతో సమాన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. రైతులు, పట్టణ ప్రాంత ప్రజలకు సహకారరంగం విశేషమైన సేవలు అందిస్తుందన్నారు. సహకార ప్రతిజ్ఞ చేసి పతాకాన్ని ఎగురవేశారు. ఆలిండియా సహ సంపర్క్ ప్రముఖ్ అడ్డూరి శ్రీనివాసరావు, డీఎల్ కాంతారావు, చక్రధర్ చౌదరి, గ్రంధి చంద్రమౌళేశ్వరరావు ప్రసంగించారు. సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది, ఏజెంట్లు పాల్గొన్నారు.



సహకార ప్రతిజ్ఞ చేస్తున్న కాంతారావు, రఘునాథబాబు తదితరులు

సీనియర్ న్యాయవాది చంద్రమౌళేశ్వరరావుకు ఘన నివాళి

పొన్నూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): పొన్నూరుకి చెందిన సీనియర్ న్యాయవాది కోటమరాజు శేష చంద్రమౌళీశ్వరరావు మృతి బాధాకరమని మండల న్యాయ సేవా కేంద్రం ఛైర్మన్, న్యాయాధికారి జి.రుక్మిణి అన్నారు. స్థానిక సివిల్ కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ న్యాయవాది చంద్రమౌళీశ్వరరావు సంతాప సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా చంద్రమౌళీశ్వరరావు మృతికి మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రమౌళీశ్వరరావు చేసిన న్యాయ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజీ సాహెబ్, న్యాయవాదులు జయరాజు, విఠల్ ప్రసాద్, వట్టికూటి లీలాప్రసాద్, ముగ్బుల్ బేగ్, తదితరులు పాల్గొన్నారు.



సంతాప సభలో మాట్లాడుతున్న న్యాయాధికారి రుక్మిణి

కన్నుల పండువగా సాయిబాబా మందిర వార్షికోత్సవం

కొల్లిపర, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం కొల్లిపర శ్రీ షిర్డిసాయిబాబా మందిరం 23వ వార్షికోత్సవాన్ని శుక్రవారం కన్నుల పండువగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో బాబా మందిరం కిటకిటలాడింది. ఉదయం 6గంటలకు బాబాకు పంచామృతాలతో, సుగంధ ద్రవ్యాలతో పండితులు అభిషేకాలు చేశారు. పండితులు కుమారస్వామి, కుటుంబరావు, జగన్నాథాచార్యులు, బాబాకు పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుదిబండి చినవెంకటరెడ్డి, కల్లం వీరారెడ్డి, కూరపాటి రవిశేఖర్‌రెడ్డి, జొన్నల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను ఆలకిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

మెరుగైన పాలన అందించేందుకే గ్రీవెన్స్

● ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

తెనాలి అర్బన్, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రజా ప్రతినిధుల గ్రీవెన్స్ కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. నియోజకవర్గంలో 13మంది వివిధ సమస్యలపై ఇచ్చిన వినతులను పరిశీలించామని వాటి పరిష్కారానికి తగిన కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. 75 ఏళ్ల వయసులో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని, ప్రజల పట్ల, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఆయన చిత్తశుద్ధి ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర పురోగతి చూసి అధికారం ఇక కల అవుతుందని భావించిన వైసీపీ నాయకులు ప్రభుత్వంపై బురద చల్లేందుకు చేస్తున్న ప్రయత్నాలు ప్రజలు గమనించాలని కోరారు. పార్టీ నాయకులు మహ్మద్‌ఖుద్దూస్, జొన్నాదుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

సొంత ఇంటి కలను నెరవేస్తున్న ప్రభుత్వం

● ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ప్రతి పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. పొన్నూరు పురపాలక సంఘంలో శుక్రవారం 138మంది లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పొన్నూరు పట్టణంలో పేదలను దృష్టిలో పెట్టుకొని గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకొని 2399 మంజూరు చేయించినట్లు చెప్పారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఇంటిని మంజూరు చేశామన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వంలో టిడ్కో లబ్ధిదారులను అక్రమంగా తొలగించి వాటిని 20 నుంచి 30 వేల రూపాయలకు అమ్ముకున్నారని ఆరోపించారు. నిడుబ్రోలులో రూ.180కోట్ల వ్యయంతో 22ఎకరాల్లో టిడ్కో గృహ సముదాయాన్ని నిర్మించినట్లు చెప్పారు. అయితే అపార్టుమెంట్లలో కొంతమంది లబ్ధిదారులు వాటిని అద్దెకిచ్చారని మరికొంతమంది నిబంధనలకు విరుద్ధంగా అమ్ముకున్నట్లు ఆరోపించారు. అయితే ఇలాంటి వారిని గుర్తించి నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త వడ్రాణం మార్కండేయబాబు, మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, హౌసింగ్ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు సత్కారం

పొన్నూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందినప్పుడే నిజమైన గుర్తింపు అని ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. పురపాలక సంఘంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి పదోన్నతి పొందిన పలాస, కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళుతున్న శ్రీనివాసరావు అభినందన సభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావును ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త వడ్రాణం మార్కండేయబాబు, మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మాణ కార్మిక సదస్సును విజయవంతం చేయాలి: ఆరేటి

పొన్నూరు, నవంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 16వ తేదీన గుంటూరు ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగే భవన నిర్మాణ కార్మిక సదస్సును విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు కోరారు. పట్టణంలోని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రదర్శన జరిగింది. పట్టణంలోని ఐలాండ్ సెంటర్ నుంచి షరాఫ్ బజార్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. కార్మిక సదస్సును విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు జి.ఏడుకొండలు, ఎడ్ల పెద్దిరాజు, హెల్పర్ బాబు శివాజీ, బ్రహ్మం పాల్గొన్నారు.